ANDHRA JYOTI, Vijayawada. Regd. No. H 543 ★★★ Telephone: 4343

122180

'LT-LK' ఎలక్ట్రీషియనుల పరిషత్

విజయవాడలో 5 నవంబరు 1966 న జరుగనున్న 'LT - LK' ఎలక్ట్రీషియనుల పరిషత్ రాకపోకల అంతరాయంవల్ల వాయిదా వేయవలసి వచ్చింది. తేది త్వరలో ప్రకటింపబడును.

శేఖర్ & రావు,
విజయవాడ - 1.

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

గుంటూరులో ప్రశాంతి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

గుంటూరు, నవంబర్ 3 — ఎట్టి అవాంఛనీయ సంఘటనలు, ఉద్రిక్త పరిస్థితులు లేక నేడిక్కడ ప్రశాంతంగా వున్నది. బస్సులు, ఇతర వాహనాలు యథాతథంగా తిరుగుతున్నాయి. పౌరజీవితం సాధారణంగా కొనసాగుతున్నది.

నంపుటి 7 :: సంచిక 124 | విజయవాడ, నవంబర్ 4, 1966 శుక్రవారం | 6 పేజీలు :: 10 పైసలు

శ్రీ అమృతరావు నిరశనవ్రత విరమణ

ముఖ్యమంత్రితో చర్చల తర్వాత ఇరవైరోజుల కఠోర దీక్షకు స్వస్తి

కేంద్రమంత్రివర్గ ఉపసంఘం నిర్ణయం పట్ల శ్రీ బ్రహ్మానందరెడ్డి హర్షం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, నవంబర్ 3—

విశాఖపట్నంలో అయిదవ ఉక్కు ఫ్యాక్టరీని నెలకొల్పాలని కోరుతూ గత 20 రోజులుగా అమరణ నిరాహారదీక్ష సాగిస్తున్న శ్రీ అమృతరావు నేటి మధ్యాహ్నం మూడు గంటలకు తన నిరాహార వ్రతాన్ని విరమించారు.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఆయనకు నారింజ రసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు.



శ్రీ అమృతరావు

ముఖ్యమంత్రి విశాఖపట్నం పయనం

విశాఖపట్నంలో అయిదవ ఉక్కు ఫ్యాక్టరీ స్థాపనకు కేంద్ర మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయించి పట్టు వచ్చిన వార్తపట్ల ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి హర్షం తెలుపుతూ "ఇదొక ముందంజ" అని పేర్కొన్నారు.

ఉపసంఘం నిర్ణయంద్వారా నిరాహార దీక్షను విరమించు కొనాలని శ్రీ అమృతరావును కోరడానికై శ్రీ బ్రహ్మానంద రెడ్డి నేడు ప్రత్యేక విమానంలో విశాఖపట్నం వెళ్ళారు.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డితో పాటు ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ తిమ్మారెడ్డి, ఉన్నత పోలీసు అధికారులు కూడ విశాఖపట్నం వెళ్ళారు.

శ్రీ సుబ్బారెడ్డి హర్షం

కేంద్ర మంత్రివర్గ ఉపసంఘం సాహసోపేతమైన నిర్ణయం గైకొన్నదని రాష్ట్ర వ్యవసాయ మంత్రి శ్రీ సుబ్బారెడ్డి అన్నారు.

వెంటనే నిరాహారదీక్ష విరమించాలని ఆయన శ్రీ అమృతరావును విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రంలో ఇక మామూలు పరిస్థితులు నెలకొనగలవన్న ఆశాభావాన్ని శ్రీ సుబ్బారెడ్డి వ్యక్తంచేశారు.

మైసూరు ప్రభుత్వం ఆర్థిక సలహాదారు మృతి

బెంగుళూరు, నవంబరు 3— రిజర్వ్ బ్యాంకు మాజీ డిప్యూటీ గవర్నరు, మైసూరు ఆర్థిక సలహాదారు శ్రీ ఎం. వి. రంగారావు నేటి ఉదయం మరణించారు. వీరికి భార్య, ఏడుగురు కుమార్తెలు గలరు. వీరి వయస్సు 81 సంవత్సరాలు.

ఉక్కుఫ్యాక్టరీపై నేడే లోకసభలో ప్రకటన

స్పీకర్ శ్రీ హుకుంసింగ్ ఆదేశం

న్యూఢిల్లీ, నవంబర్ 3—

విశాఖపట్నంలో ఉక్కు కర్మాగారం స్థాపన విషయమై కేంద్ర మంత్రివర్గం నేడు నిర్ణయం గైకొనవచ్చునని భావిస్తున్నట్లు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ సత్యనారాయణసిన్హా ఈరోజున లోకసభలో చెప్పారు.

రేపు ఈ ఉక్కు ఫ్యాక్టరీ విషయమై సభలో ఒక ప్రకటన చేయాలని స్పీకర్ శ్రీ హుకుంసింగ్ ఉక్కుశాఖ మంత్రిని ఆదేశించారు.

విశాఖపట్నంలో ఉక్కుఫ్యాక్టరీని నెలకొల్పాలని మంత్రివర్గ ఉపసంఘం నిపారసు చేసినట్లు పత్రికలలో వెలువడిన వార్తలపై ప్రశ్నించింది ప్రతిపక్ష సభ్యులు చేసిన ప్రశ్నలకు సమాధానంగా మంత్రి శ్రీ సత్యనారాయణ సిన్హా ఈ ప్రకటన చేశారు.

ఈ విషయమై ప్రభుత్వం ఇంకా ఎట్టి నిర్ణయం గైకొనలేదని శ్రీ సిన్హా చెప్పిన తర్వాత రేపు తప్పని పరిస్థితి లేదు. ఈ సమస్యపై సభలో ఒక ప్రకటన చేయాలని ఉక్కుశాఖ మంత్రిని స్పీకర్ శ్రీ హుకుంసింగ్ ఆదేశించారు.

నేడు ప్రశ్నోత్తరాల సమయం ముగియగానే శ్రీ హోమీదాజీ ఉక్కు ఫ్యాక్టరీ విషయమై కేంద్ర మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయాన్ని గురించి వెలువడిన వార్తలు సరైనవేనా అని ప్రశ్నించారు.

దానిపై పెక్కు ముఖ్యమైన నిర్ణయాలు సభ్యులకి తెలియడానికి ముందుగానే పత్రికలకు అందుకున్నవని శ్రీ ఎ. కె. గోపాలన్‌తోపాటు పలువురు సభ్యులు వ్యాఖ్యలు చేశారు.

ఈ సమస్యపైన కాలింగ్ అటెన్షన్ నోటీసు ఏమైనదో తెలుసుకొనగోరుతున్నామని కూడ గోపాలన్ అన్నారు.

శ్రీ సత్యనారాయణసిన్హా సమాధానమిస్తూ ఒక్కొక్కప్పుడు పత్రికలలో ఏవో వార్తలు వెలువడుతూ వుంటాయని, అవి నిజమేనని మనం నమ్ముతామని అన్నారు. ఉక్కు ఫ్యాక్టరీ విషయమై యింకా ఎట్టి నిర్ణయం జరగలేదని, మంత్రివర్గం బహుశా ఈరోజున నిర్ణయం గైకొనవచ్చునని ఆయన అన్నారు.

అణ్వస్త్రాల వ్యాప్తి నిరోధానికి చర్యలు

సమితి రాజకీయ సంఘం విజ్ఞప్తి

ఐక్యరాజ్యసమితి, నవంబర్ 3—

అణ్వస్త్ర వ్యాప్తినిరోధం ఒప్పందాన్ని సాధించడానికి అన్ని దేశాలు సత్వరంగా చర్యలు తీసుకోవాలని, ఈ ఒప్పందం సాధనకు అవరోధంగా వుండే ఏ చర్యను తీసికొనరాదని ఐక్యరాజ్య సమితి రాజకీయసంఘం కోరింది.

ఒక్క అల్బేనియా మాత్రం ఈ విజ్ఞప్తితో ఏకీభవించలేదు.

ఈ తీర్మానాన్ని జనవరి అసెంబ్లీ ప్రధాన సదస్సువద్ద ప్రవేశపెట్టింది.

ఈ తీర్మానాన్ని రష్యా ప్రతిపాదించగా అమెరికా బలపరచింది. 45 ఇతర దేశాలు దీనికి సహకరించాయి.

తీర్మానానికి అనుకూలంగా నూరు ఓటు వచ్చినవి, అల్బేనియా వ్యతిరేకంగా ఓటు వేసింది. క్యూబా గైర్‌హాజరైనది.

కాశ్మీర్ సమస్య

ప్రభుత్వ వైఖరిలో మార్పులేదన్న శ్రీ నందా వివరణ

న్యూఢిల్లీ, నవంబరు 3— కాశ్మీర్ విషయంలో ప్రభుత్వ విధానం మారలేదని కేంద్ర హోంమంత్రి శ్రీ నందా నిన్న లోకసభలో ఒక ప్రశ్నకు సమాధానంగా తెలిపారు.

శ్రీ పి ఆర్. చక్రవర్తి ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ ఇండియన్ యూనియన్‌లో భాగంగా కాశ్మీరుకు పూర్తి స్వతంత్ర ప్రతిపత్తి యివ్వాలన్నది తన అభిమతమని షేక్ అబ్దుల్లా ఎట్టి లేఖను వ్రాయలేదన్నారు.

జెమ్‌షెడ్‌పూరు ఉక్కు కర్మాగారంలో సెప్టెంబర్‌లో కంటె అక్టోబర్‌లో ఎక్కువ ఉత్పత్తి జరిగినట్లు బొంబాయి వార్త.

ఉస్మానియా యూనివర్సిటీ ప్రతిష్టంభన :

ముఖ్యమంత్రితో విద్యార్థి నాయకుల చర్చలు వైఫల్యం

గురువారం ఉదయం సికింద్రాబాద్ కాలేజీవద్ద పోలీసులచే లాఠీచార్జి: ఆరుగురికి గాయాలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, నవంబర్ 3—

ఉస్మానియా యూనివర్సిటీలో ఏర్పడిన ప్రతిష్టంభనను తొలగించడానికి ముఖ్యమంత్రి, విద్యార్థి నాయకుల మధ్య నేటి ఉదయం జరిగిన చర్చలు విఫలమయ్యాయి.

నేటి ఉదయం సికిందరాబాద్ కాలేజి వద్ద విద్యార్థుల సమూహాన్ని చెదరగొట్టడానికి పోలీసులు లాఠీఛార్జి చేశారు.

ముఖ్యమంత్రితో చర్చలు జరిపిన విద్యార్థి నాయకులకు ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు శ్రీ పి హెచ్. వెంకటేశ్వరరావు నాయకత్వం వహించారు. రాష్ట్ర ఆర్థిక మంత్రి డాక్టరు ఎం. చెన్నారెడ్డి కూడా చర్చలకు హాజరయ్యారు.

యూనివర్సిటీ పద్ధతిని పరిశీలించి, యూనివర్సిటీ స్వయం ప్రతిపత్తిని పరిరక్షించడానికి కొన్ని సవరణలు సూచించడానికి విద్యార్థులు, ఉపాధ్యాయుల ప్రతినిధులతోను యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ అధికారులు యూనివర్సిటీలోర్డు, విద్యాసిద్ధాంతోను ఒక ఉన్నతాధికార సంఘాన్ని ఏర్పరచాలని, అప్పుడు తమ సమస్యను పరిష్కరించగలమని విద్యార్థి నాయకులు ముఖ్యమంత్రికి తెలియజేశారు.

విద్యార్థుల కోర్కెను అంగీకరించడానికి ముఖ్యమంత్రి నిరాకరించడంతో విద్యార్థి నాయకులు సమావేశం నుంచి వెళ్ళిపోయారు.

తరువాత విద్యార్థిసంఘం కార్యాచరణ సమితి నేడు మధ్యాహ్నం సమావేశమై యూనివర్సిటీ స్వయంప్రతిపత్తి కోసం పరిరక్షణకు సమ్మెను కొనసాగించాలని నిర్ణయించారు.

ప్రస్తుతం పరిస్థితిని సమీక్షించే నిమిత్తం ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి సంఘం జనరల్ కౌన్సిల్ నేటి సాయంత్రం సమావేశం కానున్నది.

ఇది ఇలా వుండగా నేటి ఉదయం సికిందరాబాద్ కాలేజీకి చెందిన విద్యార్థులపై పోలీసులు లాఠీఛార్జి చేశారు. ఫలితంగా ఆరుగురు విద్యార్థులు గాయపడ్డారు. ఒక విద్యార్థికి తలమీద బలంగా గాయాలు తగిలాయి.

పోలీసుల అత్యాచారాలను విద్యార్థి నాయకులు తీవ్రంగా విరమించారు.

పోలీసులు దౌర్జన్యంగా కాలేజీ ఆవరణలోనికి ప్రవేశించి విద్యార్థులను విచక్షణారహితంగా లాఠీలతో కొట్టినట్లు లాఠీఛార్జి సమయంలో అక్కడ వున్న విద్యార్థి నాయకుడు ఆరోపించారు.

పోలీసుల లాఠీఛార్జిలో గాయపడిన విద్యార్థులు సమ్మె పూర్తిగా బోధించారు."

ఈ సమస్యను సుప్రీంకోర్టు త్వరలోనే పరిష్కరించగలదన్న ఆశాభావాన్ని శ్రీ దేశ్‌పాండే వ్యక్తం చేశారు.

కొన్ని వార్తలను ఖండిస్తూ ప్రభుత్వ ప్రకటన

హైదరాబాద్, నవంబర్ 3. ఉస్మానియా విశ్వవిద్యాలయం కొత్త వైస్-ఛాన్సలర్ పదవి స్వీకారం చేయడాన్ని నిరోధిస్తూ జరిపిన కార్యాచరణకు ఉత్తరువును రద్దుపరచవలసిందిగా కోరుతూ ఆ యూనివర్సిటీ ఛాన్సలర్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసినట్లు కొన్ని పత్రికలు ప్రకటించిన వార్త నిజంకాదని రాష్ట్రప్రభుత్వం నిన్న అందించింది.

పిటిషన్ దాఖలు చేసినవారు కొత్త వైస్-ఛాన్సలర్‌యేగాని ఛాన్సలర్ కాదని, ఈ విషయంలో ఛాన్సలర్ ఎట్టి చర్యను గైకొనలేదని, అయినప్పటికీ ఆ పిటిషన్ లేదని ఇక్కడి విదేశులైన అధికార పత్రికా ప్రకటన తెల్పుతున్నది.

సుప్రీంకోర్టు ఉత్తరువు అక్టోబరు 28 వ తేదీ మధ్యాహ్నం 12.15 గంటలకు గవర్నర్ కార్యాచరణకి చేరిందని, అది అదే రోజున ఉదయం 11.30 గంటలకు అందినదనడం నిజంకాదని కూడా ఆ ప్రకటన పేర్కొంది.

రాష్ట్రంలో ఉద్రిక్తత తగ్గుదల

హైదరాబాద్, నవంబరు 3 — నిన్న రాత్రినుంచి ఎట్టి సంఘటనలు జరిగినట్లు వార్తలు లేకపోవడంతో మొత్తంమీద ఆంధ్రప్రదేశ్‌లో నేడు పరిస్థితి కొంత మెరుగుపడినట్లు తోస్తున్నది.

శ్రీకాకుళంజిల్లాలో పరిస్థితి కొంత ఉద్రిక్తంగా వున్నట్లు వార్త వచ్చినా దౌర్జన్యకర్యలేవీ జరిగినట్లు తెలియరాలేదు.

విశాఖపట్నంలోను, శ్రీకాకుళంలోను అవసరమైతే తొడ్పడే నిమిత్తం పైనికులు సంసిద్ధులు.

దీక్షకొనసాగింపుకు శ్రీ వత్తి శేషయ్య నిర్ణయం

హైదరాబాద్, నవంబర్ 3. శ్రీ అమృతరావు దీక్ష విరమణపై శ్రీ వత్తి శేషయ్య మాట్లాడుతూ, శ్రీ శ్రీనివాసరావు నిరశనవ్రతం ఏర్పాటయిన అనంతరం కార్యాచరణ సంఘం నిర్ణయం వచ్చేవరకు తమ దీక్షను విరమించవని తెలియజేశారు.

ప్రెస్‌క్లబ్‌ముందు ఇట్టుఇట్టుగా దీక్ష సాగిస్తున్న విద్యార్థులకు చెందిన శ్రీ సుధాకరరెడ్డి, రామముఖ దాఖలించిన కార్యాచరణ సంఘం నిర్ణయంకోసం ఎదురుచూస్తున్నట్లు చెప్పారు.

విద్యార్థుల ఉక్కుఫ్యాక్టరీ సాధన సంఘం సర్వసభ్య సమావేశం పరిస్థితిని పరిశీలించడానికి నేటి సాయంత్రం సమావేశమవుతున్నది.

శ్రీ వత్తి శేషయ్య తమదీక్షను ప్రారంభించి నేటికి మూడవ రోజు.

ఇరిగేషన్ కమిషన్ ఏర్పాటు

న్యూఢిల్లీ, నవంబర్ 3—ఉన్నత స్థాయిని ఇరిగేషన్ కమిషన్‌ను ఏర్పాటు చేయాలన్న సూచన ప్రభుత్వం పరిశీలనలో కలదని నేడు లోకసభలో నీటి పారుదల శాఖ మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ ఒక ప్రశ్నకు లిఖితపూర్వకంగా సమాధానమిస్తూ తెలియజేశారు.

"రూపాయి విలువను మరింత తగ్గించడం జరగబోదు" — చౌధురి హామీ

న్యూఢిల్లీ, నవంబర్ 3—

రూపాయి విలువను ఇంకా తగ్గించే ప్రశ్నలేదని కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ శచీన్ చౌధురి నేడు లోకసభలో చెప్పారు.

శ్రీ హేమదాసు ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ ఇటీవలలో రూపాయి విలువ తగ్గించాలని భారత ప్రభుత్వానికి సలహాయిచ్చిన ప్రపంచ బ్యాంకుకి చెందిన బెల్ ప్రతినిధి వర్గం మరింతగా ఈ విలువ తగ్గించాలన్న సూచన ఏదీ చేయలేదన్నారు.

రూపాయి విలువను తగ్గించిన తర్వాత ఆర్థికవ్యవస్థను మెరుగుపరచడానికి ఏదర్యాణ గైకొన్నారని శ్రీ లింగారెడ్డి చేసిన ప్రశ్నకు ఆర్థికమంత్రి సమాధానమిస్తూ ఏ చర్యలు గైకొన్నదీ వివరించారు.

పారిశ్రామికోత్పత్తుల పెంపుదలకు వాటి ఎగుమతుల అభివృద్ధికి ఈచర్యలు ఉద్దేశించబడినవన్నారు.

ఇంకా అవసరమైన చర్యలు గైకొనబడగలవన్నారు.

శ్రీ హోమీదాజీ మాట్లాడుతూ రూపాయి విలువ తగ్గింపువల్ల ఎగుమతులు పెరగగలవని ఆశించడం సబ్సిడీలు రద్దుచేయడంవల్ల మరింతగా అవి తగ్గిన వన్నారు.

ఎగుమతుల రంగంలో ప్రమాదకరమైన పరిస్థితి ఏర్పడినదని ఆయన చెప్పారు.

రూపాయి విలువ తగ్గించిన తర్వాత మన ఎగుమతులు కొంత తగ్గినమాట నిజమేనని ఆర్థిక మంత్రి అంగీకరించారు అయితే ఇది ప్రమాదకరమా అన్నది వారివారి అభిప్రాయాలపై ఆధారపడి వున్నదన్నారు.

రాష్ట్రంలో త్రిభాషా పథకం కొనసాగింపుకు నిర్ణయం

యూనివర్సిటీ విద్యపై కొఠారి కమిషన్ సూచనలకు స్థూలంగా ప్రభుత్వం ఆమోదం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, నవంబర్ 3—

త్రిభాషా పథకం సమస్యపై రాష్ట్రంలోను, దేశంలోను గల విభేదాలను సమగ్రంగా తెలుసుకొనే వరకు, రాష్ట్ర ప్రభుత్వం ఆ విధానాన్ని యథావిధిగా కొనసాగించాలని నిర్ణయించింది.

యూనివర్సిటీ విద్యా విధానాన్ని గురించి తగు సూచనలివ్వడానికి నియమించబడిన విద్యాసంఘంవారి సిఫారసులపై రాష్ట్ర ప్రభుత్వం ఇంతవరకు తన నిర్ణయాన్ని రూపొందించలేదు.

ఈ విషయంలో విశ్వవిద్యాలయాలతో సంప్రదించేవరకు ప్రభుత్వం ఎట్టి నిర్ణయం చేయజాలదట.

విద్యాసంఘంవారి సిఫారసులను "స్థూలంగా అంగీకరించడం" మాత్రమే జరిగింది.

అధ్యాపకుల జీతాలు పెంచాలనే విద్యాసంఘం సూచనకు ప్రభుత్వం సముఖంగానే వున్నదని, అయితే నాల్గవ ప్రణాళికాకాలంలో కేంద్రం రాష్ట్రానికి చేయగల సహాయంపైనే దీని విషయంలో తుదినిర్ణయం ఆధారపడుతుందని విద్యాశాఖ ప్రతినిధి ఒకరు పత్రికా ప్రతినిధులతో చెప్పారు.

రాష్ట్రంలో ప్రస్తుత విద్యావిధానాన్నే కొనసాగించాలని ప్రభుత్వం అభిప్రాయపడుతున్నది. ప్రస్తుత విధానం ప్రకారం పాఠశాల ప్రవేశం వయస్సు అయిదు సంవత్సరాలు.

అయితే దేశంలోని ఇతర రాష్ట్రాలు అనుసరించే విధానాన్నే తాము కూడా అనుసరించడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా వున్నది.

త్రిభాషా సూత్రంపై రాష్ట్రంలోను, దేశంలోనగల వివిధాభిప్రాయాలను తెలుసుకొనేంత వరకు ప్రస్తుత విధానాన్నే కొనసాగించాలని కూడా ప్రభుత్వం నిర్ణయించింది.

1966 నవంబర్ 4 శుక్రవారం
శ్రీ పరాభవనామ సంవత్సర
ఆశ్వయుజ బహుళ షష్ఠి
షష్ఠి : సా॥ 5.52 పూర్వాహ్ణం : రా॥ 11.20
వర్జ్యం : మ॥ 11.27 నుంచి 1.02 వరకు

1966 నవంబర్ 5 శనివారం
శ్రీ పరాభవనామ సంవత్సర
ఆశ్వయుజ బహుళ సప్తమి
సప్తమి : సా॥ 4.36 పూర్వాహ్ణం : రా॥ 10.38
వర్జ్యం : ఉ॥ 7.00 నుంచి 8.39 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసోమా జ్యోతిర్గమయ"

శుభవార్త

ఆనందకరమైన వార్త! అమృతో పమానమైన వార్త! శ్రీ అమృత రావుగారు తమ నిరాహార దీక్షను విరమించారు!!

ఇప్పుడే— ఈ నిమిషమే— దీన్ని మేము వ్రాస్తున్నది గురువారం సాయంత్రం 3 గంటల 55 నిమిషాలకు— విశాఖపట్నం నుంచి ఈ వార్త చేరింది.

అయిదవ ఉక్కు- ఫ్యాక్టరీ సంస్థాపనకు విశాఖపట్నమే తగు కేంద్రమని కేంద్ర మంత్రివర్గం ఉపసంఘం నిర్ణయించినదన్న సమాచారం నిన్న రాత్రి అందినదాదిగా ఈ శుభవార్తకై మేము ఎదురుచూస్తున్నాము. ఉదయం మధ్యాహ్నమై, మధ్యాహ్నం సాయంత్రంగా మారినా, ఇది రాకపోవడం మాలో ఆందోళనను పెంచుతూ వచ్చింది. ఏమైనా ఇని, వచ్చి, మా మనస్సులనో ఎందరెందరి మనస్సులనో కేలికపరచింది.

ఈ సంతోష సమయంలో ఏ వివాదాస్పద విషయం ప్రసక్తిని తీసుకురారాదు. ఇప్పుడు కావలసింది తన నిరాహారదీక్షా లక్ష్యం సఫలం కాగలదన్న సూచనలు కానవచ్చినంతనే ఆ దీక్షా విరమణకు నిర్ణయించిన శ్రీ అమృతరావుగారిని అభినందించడం; ఈ శుభ పరిణామానికి ఆనందోత్సాహాన్ని జరవుకొనడం.

రైళ్ల రాకపోకలు నిలిచిపోవడం వల్ల, టెలిగ్రామ్, టెలిఫోన్ సౌకర్యాలకు సయితం విఘాతాలు కలగడంవల్ల కొన్నిరోజులుగా ఒక చోటనుంచి మరొక చోటుకు వార్తలు పంపటానికి అందడం లేదు. ఈ పరిస్థితిలో అమృతరావుగారి దీక్షావిరమణ వార్తను ఆంధ్రప్రదేశ్ మొత్తానికి అందించడానికి కృషి చేయాలి. ఈ చర్య రాష్ట్రంలో తిరిగి శాంతిని నెలకొల్పడానికి తోడ్పడుతుంది.

ఐదవ ఉక్కుఫ్యాక్టరీ విషయమై భారత ప్రభుత్వం తన నిర్ణయాన్ని రేపు (శుక్రవారం నాడు) లోకసభలో ప్రకటించాలని స్పీకర్ హుకుంసింగ్ ఆదేశించి నందున మరి 24 గంటల లోపుగానే మరొక శుభవార్తను మనం వినబోతున్నట్టు విశ్వసించవచ్చు.

వియత్నాంపై ఐక్యజోస్యం

పంచ ప్రధాని, ప్రెసిడెంట్ టిటో, ప్రెసిడెంట్ నాసర్ల సమావేశం జరగాలన్న ఆలోచన ఎవరికి వచ్చిందో గాని మొత్తంమీద తమషా ఆలోచనే. విజ్ఞానికి, ఉక్కిన విధానం, శాంతియుత సహజీవనం, విరాయుధీకరణలను బలపరచి, వియత్నాంలో యుద్ధ విరమణకు కృషి చేయవలసిన సమయమే ఇది.

ఢిల్లీలో పత్రికా విలేకరుల సమావేశంలో శ్రీ నాసర్‌ను ప్రశ్నించినప్పుడు, దక్షిణ వియత్నాంలో పోరాడుతున్న ఉత్తర వియత్నాం సైనికులంటూ వున్నారని తాను భావించడం లేదని, అయినా అక్కడి నుంచి విదేశీయ సైనికులందరి ఉపసంహరణ జరగాలన్న ప్రతిపాదనను తాను సమర్థిస్తానని ఆయన చెప్పారు. జెనీవా ఒప్పందంలోని సారాంశమిదే. వియత్నాం నుంచి విదేశీయ సైనికుల ఉపసంహారమే కాదు - అక్కడ వున్న సైనిక స్థావరాల రద్దు కూడా జరగాలి. ఈ అభిప్రాయం అందరికీ సమ్మతమే.

విజ్ఞానికి, సైనిక స్థావరాలు, సైనిక ఒప్పందాలవల్ల ఏర్పడే ప్రమాదాన్ని గురించి, యుద్ధ ప్రమాదాన్ని గురించి ప్రపంచాన్ని హెచ్చరించడానికి సెప్టెంబరు 13 నుంచి 16 వ తేదీ వరకు ఢిల్లీలో ఒక సమావేశం జరగనున్నది.

త్రైపాక్షిక రాజ్య సమావేశానంతరం వెలువడిన సంయుక్త ప్రకటనను మనం సమర్థించగానే బలపరుస్తున్నాము. 70 దేశాల నుంచి 150 మంది ప్రతినిధులు ఢిల్లీ సమావేశంలో పాల్గొనబోతున్నారు. సరిగా నెహ్రూ జయంతి సమయంలోనే ఈ మహాసభ జరగనున్నది.

ఒకప్రక్క మరోలాలో ప్రెసిడెంట్ జాన్సన్ తన అనుచరులతో సంప్రతింపులు జరుపుతున్నప్పుడు వియత్నాం యుద్ధవిరమణ జరిగే మార్గాలను సూచించడం ఢిల్లీ సభ విధి. త్రైపాక్షిక సభ లక్ష్యాలలో ఇది ఒకటి. వియత్నాం యుద్ధ భీభత్సం అందరికీ తెలిసిందే. ఉత్తర వియత్నాంపై యుద్ధ కవచాన్ని చేయకుండానే అమెరికా దాడిపై దాడులు సర్వం కురిపిస్తున్నది. అమెరికా దక్షిణ వియత్నాం ప్రభుత్వం తోడ్పాటు పున్నదనుకోండి. అయితే, ఈ యుద్ధంలో వియత్నాం నియంతకు అమెరికా తోడ్పాటు లేకపోతే వారు అక్కడ ఒక్కక్షణంకూడా అధికారంలో వుండలేరు. వియత్నాంలో రెఫరెండమ్ తీసుకుంటే, 80 శాతం ప్రజలు డాక్టర్ హోచిమిన్‌కే ఓటుచేస్తారని జనరల్ బసెన్‌హోవర్ తన గ్రంథంలో వ్రాశాడు. అప్పుడు బసెన్‌హోవర్ చెప్పింది ఇప్పుడు పూర్తిగా నిజం.

ఇటీవలి కాలంలో వియత్నాం యుద్ధమంతటి భయంకరమైనదిలేదని చెప్పవచ్చు. ప్రతిరోజు అక్కడ అనేకమంది పురుషులు, స్త్రీలు, పిల్లల విమానాయ ప్రయోగానికి మరణిస్తున్నారు. నపాం బాంబుల ప్రయోగంవల్ల కూడా వందలాది మరణిస్తున్నారు. ఈ భీభత్సానికి అంతం వ్యక్తిచెప్పాలి. త్రైపాక్షిక సభ ఈ విషయాన్ని ప్రపంచానికి వివరించగలిగితే, అది సార్థక్యాన్ని పొందినట్టే.

ఈ మధ్యనే అధినేతలు చేసిన ప్రకటనకు ఇండియా హర్షం వెలిబుచ్చుతున్నది. జవహర్‌లాల్ నెహ్రూ అవలంబించిన విధానాలకు ఇండియా సమర్థన కూడా హర్షించదగింది. బహుశా శ్రీ నెహ్రూ అత్మ త్రైపాక్షిక సమావేశంలో పాల్గొని వుంటుంది. తన ప్రమేయమే కాక, మొత్తం ప్రపంచాన్ని ప్రభావితంచేసిన ఆయన విధానాలను అనుసరించడమే ఆయనకు మనం నిర్మించగల సముచిత స్మారకచిహ్నం. యుగయుగాలుగా మనం నిర్మించుకున్న నాగరికతను రక్షించుకొనడానికి ఇదే ఏకైక మార్గం.

— దివాన్ చమన్‌లాల్

మద్రాసులో "శాస్త్రి భవన్"

మద్రాసునగరంలో పేరు వేరుపోట్ల అద్దె భవనాలో ఇంతవరకు నడిచేస్తూవున్న కేంద్రప్రభుత్వ కార్యాలయాలను దాదాపు 303 పైగా ఒక చోట చేర్చి ఉద్యోగులకు, ప్రజలకు, ప్రభుత్వానికి వీలుగా వుండేందుకు నిర్మించబడ్డ ఏడు అంతస్తుల బృహద్భవనానికి గురువారం ఉదయం లాంఛనప్రాయంగా ప్రారంభోత్సవం జరిగింది.

చెట్టుచేమలతో సుందరంగాను, ప్రశాంతంగాను వుండే సంగంజాతంలో హడోస్ రోడ్ ప్రక్కన వెలసిన ఈ అందమైన భవనానికి ప్రారంభోత్సవం చేసిన శ్రీ ఎం. భక్తవత్సలం దానికి "శాస్త్రి భవన్" అని రిటైరైపోయిన లాల్ బహదూర్‌శాస్త్రి జ్ఞాపకార్థం నామకరణంచేశారు. మూడేళ్ళలోపుగానే పూర్తియైన ఈ భవన నిర్మాణాన్ని గురించిన ముఖ్య లక్షణాలను పేర్కొంటూ, ఈ భవనం కేంద్ర ప్రభుత్వ అవసరాలను తీర్చడమేకాకుండా మద్రాస్ నగరానికి ఒక సూతన శోభను, సౌందర్యాన్ని చేకూర్చుతుందని సంతోషపడ్డారు శ్రీ భక్తవత్సలం.

ఈ సందర్భంగా కేంద్ర భవన నిర్మాణ శాఖ మంత్రి శ్రీ మెహర్‌చంద్ఖన్నా ఒక సంబేళాన్ని సంపుతూ, ఈ కొత్తభవనం పూర్తి అయినందుకు తమ హర్షాన్ని వెలిబుచ్చుతూ, ఈ రంగంలో జరగవలసినపని ఇంకా చాలా వున్నదని ప్రజలకు జ్ఞాపకం చేశారు.

వాస్తు శిల్పాన్ని గురించి ఏమీ తెలియని సామాన్య ప్రజలకు కూడా ఈ కొత్తభవనంలో ఒక విలక్షణ సొగసు, విశిష్టమైన వసతిని గోచరించక మానవు. ఏడు అంతస్తులు ఎత్తిపిడి విశాలంగల ఈ భవనపు నిర్మాణానికి 71 లక్ష రూపాయలు ఖర్చు అయింది. 3.5 ఎకరాల వైశాల్యం గల ఆవరణలో నిర్మించబడ్డ ఈ భవనంలో 34 కార్యాలయాలకు చోటు వున్నది. దానిలో రెండు వేలమంది ఉద్యోగులు పనిచేయవచ్చు.

ఇంతేగాక, ఈ భవనానికి ఆధునిక పద్ధతులలో ఏర్పాటుచేయబడ్డ యాంత్రిక వసుపాయాలన్నీ వున్నాయి. 25 కారుపెట్లు, అగ్నిలిప్తుల, విద్యుత్శక్తి పరంపరా మొదలైనవన్నీ, ప్లాన్—ప్లేటు డిజైన్ పద్ధతిని అనుసరించి నిర్మించబడ్డ ఈ కట్టడంలో చాలా పొదుపు (ముఖ్యంగా ఎత్తులో) వున్నదని నిర్మాణ శాస్త్రజ్ఞులు చెప్పగా వింటున్నాము. ఇలాంటి భవనాలు పాశ్చాత్య దేశాలలో లెక్కకు మిక్కుటంగా వుండివుండవచ్చు. మనదేశంలో కూడా ఢిల్లీ, కలకత్తా, బొంబాయి నగరాలలో చెదురు మదురుగా ఒకటి రెండు వుంటే వుండవచ్చు కాని చెన్నపట్నం నగరంలో ఇదే మొట్టమొదటిది. ఇంతకంటె ఎత్తైయిన నిర్మాణం ఒకటి వున్నదేమోగాని ఇన్ని కొత్తదుపాయాలు గల భవనం వున్నదనుకోను.

—"ఆంధ్రజ్యోతి" మద్రాసు ప్రతినిధి

ప్రపంచ రాజకీయాలు

బ్రిటిష్ విదేశాంగనీతి — విల్సన్‌కు కన్సర్వేటివ్‌ల ప్రక్కతాళం

బ్రిటన్‌లో రాజకీయ పక్షాల మహాసభల హంగామా ముగిసింది. ఇప్పుడు అందరిదృష్టి ప్రభుత్వ ప్రధాన కార్యాలయం వైపు మళ్ళింది. ఇదివరకు పార్టీ మహాసభలలో బ్రిటిష్ విదేశాంగ విధానం అంత ప్రముఖస్థానం వహించేది కాదు. మొన్న బ్రిటన్‌లో జరిగిన లేబర్ పార్టీ మహాసభలోను, అంతకుపూర్వం జరిగిన లిబరల్‌పార్టీ మహాసభలోను విదేశాంగ విధానం ప్రముఖ పాత్ర వహించడమేకాక కొంత ఉద్రిక్తతను వయితం వృద్ధిచించింది. పోతే మూడు పార్టీల మహాసభలలోను బ్రిటిష్ ఆర్థిక విధానం తీవ్రమైన చర్చకు గురైనది. ఎందువల్లనంటే బ్రిటిష్ విదేశాంగ విధానం వలనే ఆర్థికవ్యవస్థ కూడా అస్తవ్యస్తంగా వున్నది.

అయితే, ఈ రెండు రంగాలలోని చిక్కులకు పరస్పర సంబంధం లేకపోలేదు. ఈ విషయాన్ని ప్రతి మహాసభలోను ఉపన్యాసకులు స్పష్టంచేస్తూ వచ్చారు. ప్రపంచంలో బ్రిటన్ ఒక అగ్ర రాజ్యంగా వుండదలచుకుంటే, అది తన విదేశాంగ విధానాన్ని మార్చుకోవాలని మూడు పార్టీల మహాసభలలోని ఉపన్యాసకులు పేర్కొన్నారు.

హ్యూమ్ ప్రగల్భాలు

బ్రిటిష్ విదేశాంగ నీతికి ఒక చిక్కు వస్తున్నది. తాను సాధించలేని లక్ష్యాలను అది పెట్టుకుంటున్నది. ఉదాహరణకు, టోరీ పార్టీ మహాసభలో మాజీ ప్రధాని సర్ అలెక్ డగ్లస్ హ్యూమ్ ప్రసంగిస్తూ బ్రిటన్‌కు ఆపారమైన నైతికబలం కలదని, అందువల్ల అంతర్జాతీయ రంగంలో అది విజయం తన లక్ష్యాలను సాధించగలదని అన్నారు.

అయితే, అంతర్జాతీయ రంగంలో బ్రిటన్ చేస్తున్నదేమిటి: కేవలం తనపరిహద్దులనురక్షించుకొనడమా: ఇతర దేశాలతో మిత్రత్వాన్ని నెరపడమా: కాదు. ప్రపంచ వ్యాప్తంగా సైనిక ఒప్పందాలను, మిత్రత్వాలను నెరపుతుని అంతర్జాతీయ రంగంలో "పోలీసుమన్"గా తన స్థానాన్ని కాపాడుకొనడమే దాని లక్ష్యం.

"అత్యవసరమైన మన ప్రయోజనా"లని సర్ అలెక్ తన ప్రసంగంలో పేర్కొన్నదాన్నిబట్టి ఇది పూర్తిగా సమర్థనం. యూరప్‌లో బేరమాడగల స్థితిలో బ్రిటన్ వుండాలన్నది కూడా ఆ లక్ష్యాలలో ఒకటి. "మిసైల్స్ యుద్ధ యుగంలో మనకు భారీ ఎత్తున అణ్వస్త్ర సంపద వుండ"లని కూడా సర్ అలెక్ డగ్లస్ హ్యూమ్ అన్నారు.

"నాటో"లో బ్రిటన్ వుండాలి. ఆ ప్రాంతంలో అది తన బాధ్యతలను నిర్వర్తించాలి. అలాగే ఆసియాలో అది తన పలుకుబడిని పెంపొందించుకొనడాని! "అంజూస్"లో సభ్యత్వాన్ని సంపాదించాలి."

ఇదంతా మొత్తం జాతీయోత్పత్తిలో పీడుకాతం పొయ్యుమ రక్షణ కాల బడ్జెటు కేటాయింపు పెంచినప్పుడే సాధ్యమని సర్ అలెక్ స్పష్టంచేశారు.

"తన రక్షణకు, స్వేచ్ఛా ప్రపంచం భద్రతకు ఈపాటి త్యాగంచేయలేని దేశం అంతర్జాతీయ రంగంలో తన బాధ్యతలను నిర్వర్తించలేదని కూడా సర్ అలెక్ అన్నారు.

విల్సన్ వైఖరి

విల్సన్ అయితే ఈ విషయాన్ని ఇలాంటి భాషలో చెప్పివుండేవాడు కాదు. దీన్ని మరింత తియ్యగా, వంచనా శిల్పంతో కూడిన భాషలో చెప్పి వుండేవాడు. ప్రధాని అయినప్పటినుంచి

అంతర్జాతీయ రంగంలో బ్రిటన్ నిర్వర్తించవలసిన పాత్రను గురించి అయన ఈ లేఖలోనే చెబుతున్నారు. అయితే, ఈ లక్ష్యాలను సాధించడానికి అయన అనుసరించదలచిన విధానాలు వేరు.

అందువల్ల, అలెక్ చెప్పినట్టుగా "నాటో"ను పునర్నిర్మించాలని అయన కోరాడు. ఆసియాను సమష్టి రక్షణ కలిగించడానికి థాయిలాండ్, ఇండోనేషియా, సింగపూర్, మలేషియా, భారత ఉపఖండంలో ఒక సైనిక సంస్థను ఏర్పాటు చేయాలని సర్ అలెక్ అభిప్రాయం.

అలాగే "అంజూస్"లో బ్రిటన్ చేరాలనే ఆకాంక్షయాన్ని కూడా విల్సన్ బాహాటంగావ్యక్తం చేయడు, ఎందువల్లనంటే, ఆ ఒప్పందంలో ఇప్పటివరకు బ్రిటన్ లేదు, కాబట్టి, ఇప్పుడు ఆ ఒప్పందంవల్ల బ్రిటన్ అనక్తిని వ్యక్తంచేస్తే అనుమానాలు కలుగవచ్చునని విల్సన్‌కు తెలుసు.

ఏమైనా, అంతర్జాతీయరంగంలో బ్రిటన్ నిర్వర్తించవలసిన పాత్రకు సంబంధించి విల్సన్ హ్యూమ్‌ల మధ్య అంతరంగంలో భేదాభిప్రాయాలులేవని చెప్పవచ్చు. కాగా, బ్రిటిష్ విదేశాంగ విధానం ఈ విధంగా రెండు పార్టీల సమ్మతితో నడుస్తున్నదన్నమాట.

అయితే, ఈ అలోచనలన్నీ ఇప్పటి బ్రిటన్ పరిస్థితికి అనుగుణంగా వున్నవా? అన్న ప్రశ్న వస్తుంది. అసియాలో భద్రతకు పెట్టనికోటగా సర్ అలెక్, మలికొండరుజాపిస్తున్న "సియాటో"లో చేరడానికి ఇప్పుడు కొత్తగా ఏ అసియన్ రాజ్యం సిద్ధంగావున్నది?

ఇక, యూరప్‌లోకూడా బ్రిటన్ అభిప్రాయాలను ఎవరు ఆమోదిస్తారు. కనీసం ప్రాన్సుకూడా దాని అభిప్రాయాలను ఆమోదించడం లేదుగదా! ప్రాన్సు తనకుతానుగా స్వతంత్ర అభిప్రాయాలను అనుసరిస్తున్నది. శాంతియుత సహజీవనంవల్ల ఇప్పుడు ప్రాన్సుకు అనక్తి పెరుగుతున్నది. మరి, పశ్చిమ జర్మనీ కూడా బ్రిటన్‌మాట వినదు. అందువల్లనే "నాటో"లో ఇప్పటి సంక్షోభం ఏర్పడింది.

ఇప్పుడు బ్రిటన్‌లోని పాలనవర్గంవారు బ్రిటన్ క్రమంగా అమెరికాతో సంబంధాన్ని తగ్గించుకోవాలని కోరుతున్నారు. అమెరికాతో సన్నిహితత్వంవల్లనే అసియాలోను, యూరప్‌లోను బ్రిటిష్ విదేశాంగ విధానంలో సంక్షోభం ఏర్పడిందని వారి అభిప్రాయం. అమెరికాతో పొత్తును వదలుకున్నప్పుడు బ్రిటన్‌కు ఇప్పుడున్న చిక్కులు చాలావరకు తగ్గవచ్చు. దానికి మరింత స్వేచ్ఛలభించవచ్చు.

ఇప్పుడు అసలు సమస్య ఆంగ్లో-అమెరికన్ మిత్రత్వంకోసం బ్రిటన్ తన రక్షణ బడ్జెటును పెంచుకున్నదా: లేదా: అన్నదికాదు. అమెరికాతో సంబంధంకోసం బ్రిటన్ ఇంత మూల్యాన్ని ఎందుకు చెల్లిస్తున్నదనే.

లేబరుపార్టీలోనివారు కూడా ఈ ప్రశ్ననే అడుగుతున్నారు. ఇంతకాలంగా అమెరికాతో పొత్తుకోసం టోరీ ప్రభుత్వమైనా, లేబర్ ప్రభుత్వమైనా తాపత్రయపడినవంటే, అది బ్రిటన్‌కు అవసరమని అని భావించినందువల్లనే.

ఏమైనా ఒక్కవిషయం మాత్రం నిజం. బ్రిటన్ కున్న సామ్రాజ్యం పోయింది. కాని, దాని ప్రభుత్వాధినేతలైనవారికి మాత్రం సామ్రాజ్యవాద దృక్పథం పోనూపట్టు కలిపించడం. అందువల్లనే అది అసియాలోను, యూరప్‌లోను జరిగే ప్రతి సంఘటనలోను చేయి పెడుతుంది. అందువల్లనే అది ప్రతి సైనిక ఒప్పందంతోను సంబంధం పెట్టుకుంటున్నది, కనుకనే, అది ఇంకా ప్రపంచ మంతటా సైనిక స్థావరాలను నిర్వహిస్తున్నది.

ఈవ్యాధి తుదరవంతవరకు బ్రిటన్‌కు వాస్తవమైన విదేశాంగనీతి అంటూ ఏర్పడ్డం సాధ్యం కాదు.

తైచుంగ్ నేటివ్ -1 — శ్రీకాకుళంజిల్లాలో రైతుల మహోత్సాహం

(నిన్నటి సంచిక తరువాయి)

హనుమాన్ జంక్షన్ సమీపాన వంట దెబ్బతినకుండా చెప్పబడే మరొక తైచుంగ్ నేటివ్-1 వరి పొలంచూశాము. ఈ పొలం ఒక మిల్లు యజమానిఅయిన తూస్వామిది. సమయానికి వాడదొరకనందున నేనూ వారిని కలుసుకోలేకపోయాను. పొలంలో వున్న పాలేరు నేను కోరగా వరిలేనవై పొలంలో నాలుగుపిక్కల నుంచి మూడు వరిమొక్కలను పీకియిచ్చారు.

కోతకు సిద్ధంగాఉండి ఎర్రబారుతున్న ఈ మొక్కల కాండంలో ఏనో పుడుగులు కనిపించాయి. ఈ పుడుగును "సైంబోరర్" అంటారని శ్రీ వేణుగోపాలరావు చెప్పారు కంకులుఅసహజంగా దాలా పెద్దవిగాఉన్నవి. మూడు మొక్కలను జాగ్రత్తగా పరిశీలించి లెక్కిస్తే కంకుల ఉన్నకర్రలు 54 కనుపించాయి. ప్రతి కంకికి సగటున 121 దాన్యపు గింజలు ఉన్నవి. జాగ్రత్తగా లెక్కించేందుకు వీటిని హైదరాబాద్ తీసుకు వెళ్ళాము.

వంట ఇంత అద్భుతంగా ఉంటే లోపమేమిటని తెలుసుకుంటే, పుడుగుల కాలడంవలన ధాన్యంలో కొన్ని తోడగింజలు ఉన్నట్టు తేలింది. ఎకరువులు, మందులు క్రమపద్ధతిలో జాగ్రత్తగా యివ్వకపోవడమే ఈ జబ్బుకు కారణమని పొడుగు రైతులు నాకు వివరించారు.

కృష్ణాజిల్లా పర్యటనలో నేను కలుసుకున్న అనేకమంది రైతులలో ఇక్కడ ఉదహరించదగు ముఖ్యులలో మరొకరు గన్నవరం సమీపాన ఆత్కూరు గ్రామానికిచెందిన శ్రీ ఎం. వి. శేషయ్య. వీరి పరిచయం చాలా ఆసక్తి దాయకమైనదిగా తెలిసింది.

శ్రీ వేణుగోపాలరావు సహాయంతో నేను ఆత్కూరు గ్రామం చేరేవరికి గన్నవరం నుంచి ఆ మార్గంగుండానే విజయవాడ తిరిగి వెళ్ళవలసి వున్న విలేకరుల బృందం కొరకు ఎదురుచూస్తున్న కొందరు వ్యవసాయ శాఖాధికారులు అక్కడే రోడ్డుపై నిల్చుని శ్రీ శేషయ్యతో మాట్లాడుతున్నారు. వారి పరిపొలం రోడ్డుప్రక్కనే ఉంది ప్రక్కప్రక్క ఒక ఎకరంలో గుర్తు అక్కడక్కడ ఒక ఎకరంలో తైచుంగ్‌నేటివ్-1 శ్రీ శేషయ్య నందిస్తున్నారు.

మేము అక్కడికి చేరగానే తమ పంటా వణ అని "క్రొత్త వంగడంపై మీ అభిప్రాయం ఏమిటి" అని ఒకఅధికారి శ్రీ శేషయ్యను అడగడం "అది మంచిది కాదంది" అని సమాధానంచెప్పడంతోనే జరిగాయి. శ్రీ వేణుగోపాలరావు మౌనంగా వున్నారు. నేను మాట్లాడలేదు.

ఈ వంగడం మంచిదికాదని, చాలామంది కనపడినారని ఉదయం రైలు దిగగానే నాతో వడేవడే చెప్పిన అ అధికారి సంతృప్తిగా నావైపు చూచి "నేను అప్పుడే చెప్పాగా" అన్నారు. ఆతర్వాత కొద్దిసేపటికి తోటి విలేకరుల బృందం రావడంతో వారితో బయలుదేరి అధికారులు విజయవాడ వెళ్ళారు. నేను అక్కడే కొంతసేపు వుండి మళ్ళీ శ్రీ శేషరామయ్యను కలుసుకున్నాను.

వారితో 15 నిమిషాల చర్చ అనంతరం తేలిన విషయాలు: కొత్తవంగడంవారిని వప్పపెట్టలేకు. అది మంచి కాదని కూడా శ్రీ శేషరామయ్య భావించడంలేదు. వారు చెప్పిన లెక్కల ప్రకారం కొత్త వంగడంవల్ల అదనపు లాభం రాగలదని అయన అనుకున్నారు. గిలిపిస్తే గుత్తి అక్కడక్కడ పైడ నేలకు ఒరగుతుంది. కొత్త వంగడానికి అప్రమాదం లేదు. వివరాలు

శ్రీ

ఆదిరాజు వెంకటేశ్వరరావు

శ్రీ శేషరామయ్య చెప్పిన ప్రకారం ఈ కొత్త వంగడానికి అధిక క్రమ అవసరమని, దీనికి కూడా మరికొంత భూమిలో ఈ వంగడం వండించవలసివస్తుందని వారు చెప్పారు.

ఉన్నికృష్ణజిల్లాలో జరిగిన సభలో వంగడం బాగోగులుకాక ప్రభుత్వం దానికి రక్షణవరర నిర్ణయించినదనివిమర్శకులు ప్రస్తావించడం, ఈ విలేకరికి అవగాహనమైన ఇతరవంగడాలతో పోల్చి సమగ్రంగా పరిశీలిస్తే విమర్శకులు తమ వాదనకు బలం చేకూర్చుకొనేందుకు అనేక సన్నాగాలు పన్నుతూ రకరకాల ప్రచారం చేస్తున్నారని విదితమవుతుంది.

పన్నియ్యం కాకపోవడంవలన మనకు తిండికి సరికిరావని, ఉత్పత్తి అధికమైతే ధరలు తగ్గిపోగలవని, ఈ వంగడం మంచిది కాదంటే ప్రభుత్వం అధిక సహాయం చేయవచ్చునని కూడా కొందరు లోపాయికారిగా చెబుతూ ఈ వంగడానికి వ్యతిరేక ప్రచారం చేయిస్తున్నారని అనుమానం కలుగుతున్నది.

నల్గొండజిల్లా పర్యటన

నల్గొండ జిల్లా పర్యటనలో కూడా ఈవంగడం అక్కడ మంచి ఆదరణ పొందుతున్నట్టు తెలిసింది. ఆ జిల్లాలో ఇప్పటి వంటకు 350 ఎకరాలకు నిత్తనాలు సరాయి. జిల్లాలో ఎక్కడా "బ్లైటు" అనే మాటే వినపించలేదని, మొక్కలు సగటున 30 నుంచి 35 కర్రలు వుండడమే కాక ఒక పొలంలో 70 కర్రలు కూడా కనపించాయని జిల్లా వ్యవసాయ శాఖాధికారులు తెలిపారు.

"సైంబోరర్"ను అదుపు చేసేందుకు కారణమేమంత "ఎంద్రిన్" దొరకలేదని దానికిబదులుగా రైతులు అవసరానికి తగిన పెరో తంకియాన్" వస్త్ర యి చేశామని కూడా అధికారులు చెప్పారు. రాలీ వంటకు ముందుగానే మంచి ఫీచ్చులుకేరు.

నల్గొండ జిల్లా కలెక్టర్ నారాయణమూర్తిరావు వెళ్ళి గువ్వమడివరి గ్రామంలో ఎ. రామచంద్రరెడ్డి తైచుంగ్‌నేటివ్-1 వండించిన అరఎకరం పొలంకూడా చూశాము. అదనపు అన్న ఎకరాకు 160 రూపాయలు మాత్రమేనని, అదనపు రాలీ ఎకరాకు 14 బస్తాలకు తగ్గినదని అనుభవాన్నిబట్టి తాము అభిప్రాయపడుతున్నారని శ్రీ ఎ. రామచంద్రరెడ్డి చెప్పారు. తమ సంప్రదాయ వరి వంగడాలవలె ఈ వంట గాలికి పడిపోదనికూడా అయన వివరించారు.

మేము చూచిన మరొక పొలం పొలిపల్లి రాంనగర్ గోవిందరెడ్డి గారిది కూడా బాగా ఉంది.

ఆంధ్రదేశంలో ఈ విలేకరుల బృందం అనధికారికంగా వర్యటన శ్రీకాకుళంజిల్లాలో కొనసాగింది. ఈ జిల్లాలోకూడా అనేక విషయాలను మేము తెలుసుకోగలిగాము.

శ్రీకాకుళంజిల్లాలో అధికారులు సేవ

వ్యవసాయాధికారుల నుంచి రిక్షువేవన్‌పై వచ్చి నేవసర్ సీడ్స్ కార్పొరేషన్‌లో పని చేస్తున్న అధికారుల కార్యదీక్ష, నిజాయితీ, నిరంతర పరిశ్రమ తమ తెంలో గర్వకారణంగా ఉన్నదని ఈ జిల్లా పర్యటనలోనే కార్పొరేషన్ అధికారి ఒకరు పదేపదే మాకు తెలిపారు. విశాఖపట్టణం, శ్రీకాకుళం జిల్లాలలో వ్యవసాయ శాఖాధికారులు కూడా రైతులు చేస్తున్నారని మేము విన్నాం.

ఈ విధమైన అనుభవం కూడా పరిస్థితులలోనే పాలకొండ తాలూకా చిన మంగళాపురం గ్రామరైతు కొత్త వంగడంతో ఎకరాకు 43 బస్తాల రాలీని సాధించాడు. తరతరాల వ్యవసాయం ఎప్పుడూ ఆ పొలంలో 10 బస్తాలకు మించి పండలేదు.

1965-66 రాలీ వంటకు తమంతటతాము ముందుకు వచ్చి ఉత్సాహంతో వంగడం చేపట్టిన శ్రీకాకుళం జిల్లా రైతులు ఈసారి రాలీకి రెండువేల ఎకరాలు సేద్యం చేస్తున్నారు.

20 వేల ఎకరాల ఇఎస్ వంటలో దాదాపు సగభాగం పీటిఎర్రడి. ఇతరలోపాలన్నీ దెబ్బతిన్నవి. దీనితో రైతులు విస్మయం చెందుచున్నవేనిన పొలాలు కూడా ఉన్నవి. "మొదట ప్రచారం చూచి చాలా భయపడినా తరువాతనే "బ్లయిట్" ఎక్కడా కనపించలేదు. ఒకరిద్దరు ఫీర్యాదుచేసినప్పుడు పొలంలో "సైక్లోసైక్లిన్" చల్లితే బాగానే ఉంది అని అక్కడి రైతులు, అధికారులు వివరించారు.

పాలకొండ తాలూకా రాజాపేట గ్రామస్థులు శ్రీ ఎండవ సత్యనారాయణరావు నాయుడు వరి ఎకరాలలో తైచుంగ్‌నేటివ్-1 వండించారు. ఎకరానికి విత్తనాలు 1081 రూపాయలు ఖర్చయినట్టు అయన చెప్పారు. పీలుపుపల్లి తాలూకాలో పెద్దపురంలో శ్రీఇల్లా రామచుపులు 75 సెంట్లు భూమిలో నేనివేసి వండించారు.

రణస్థలం మండలి అధ్యక్షులు శ్రీ. జి. సూర్యనారాయణ నాయుడు ఎనిమిది ఎకరాల పొలం చెడిపోయింది. అలాగే, నారు పక్షాలంలో వేయలేదని, ఎరువులు, మందులు సక్రమంగా వాడలేకపోయామని అయన అంగీకరించారు. "సాంకేతిక సలహాలంటూ వ్యవసాయానికి ఒకటి దొరుకుతుందని తెలిసేసరికి ప్రజలలో పెద్దపెట్టున ప్రచారం జరగాలి. మండలి గ్రామస్థాయిలో వ్యవసాయ శాఖ సిబ్బంది చిరునుల సంఖ్య పెరగాలి. సరికరాలు ఎక్కువగా ఇవ్వాలి" అని శ్రీ సూర్యనారాయణనాయుడుగారు వక్కాణించారు. ఇవి జరిగితే వ్యవసాయానికి, కొత్త వంగడాలకు భవిష్యత్తుందని కూడా అయన అన్నారు.

వ్యాధి పోకి పైకు చెడిపోతుంటే నికాకు చెంది-వేరే వంట నేను కుందామని పొలం తిరగకున్నిన పాలకొండ మండలి ఉపాధ్యక్షులు శ్రీ జి. కామేశ్వరరావు "తుండ ఇద్దరు కొట్టివట్టు" తాము అనుభవించిన యిబ్బందులు వర్ణించలేని నిర్మొహమాటంగా వెళ్ళకక్కారు. అయన అలుకుడు అలవ్యంగా చేశాడు. విత్తనాలు మంచివి దొరకలేదు. ఒక దశలో అసలిని నివారించేందుకు అధికారులు ప్రయత్నించగా, విలేకరుల బృందం కలుగుకోనేసి కొని మాట్లాడ వలదని అధికారులకు కోరి చెప్పడమనుకున్న విషయాలు నిర్భయంగా చెప్పమని అతనిని ప్రోత్సహించాడు.

"రైతుకు సలహాయిచ్చి తమమని పొత్తి తమమని పొత్తి తమమని పొత్త

అమెరికా సైన్యంలో దాదాపు నాల్గవవంతు వియత్నాంరంగంలో

పారిస్, నవంబర్ 3—

అమెరికా సాయుధదళాలలో నూటికి 23 వంతులు మేరకు వియత్నాం పోరాటంలో ప్రత్యక్షంగా సంబంధం కలిగి వున్నట్టు తెలుస్తున్నది.

అమెరికాకు చెందిన "నేషనల్ రిఫెన్సు ఫండ్" అనే అధికారవర్గక ఈ విషయాన్ని పేర్కొన్నది.

ఈ యుద్ధంవల్ల అమెరికాకు వచ్చే బడ్జెట్టులో కనీసం 120,000 లక్షల డాలర్లు అదనపు భాగలదనికూడా ఇది తెలిపింది.

వియత్‌కాంగ్‌ల కోసం గాలింపు

సైగాన్, నవంబరు 3— మొన్న దక్షిణ వియత్నాం జాతీయ వినోత్సవ సందర్భంగా జరిగిన సైనిక విన్యాసాలను తిలకించిన ప్రజలపై కొత్తగా జరిపిన వియత్‌కాంగ్‌ల కాల్పం చిన్న ప్రమాదం గస్తీదళాలవారు సైగాన్ పరిసరాలను పూర్తిగా గాలించారు. కాని వియత్‌కాంగ్‌లు దొరకలేదు.

తమకు వియత్‌కాంగ్‌లున్నారని అనుమానం కలిగిన అన్ని ప్రదేశాల పైన చిన్న రాత్రి ప్రమత్త సైనికులు కాల్పులు జరిపారు.

అమెరికా దాడులు

నవంబరు ఒకటవ తేదీన అమెరికా విమానాలు ఉత్తర వియత్నాంపై జరిపిన దాడులలో 68 మంది ఉత్తరవియత్నాం సైనికులు మరణించినట్లు తెలుస్తున్నది.

అమెరికన్ దళపు రైతు పట్టాంపైన, ఇతర కీలక ప్రాంతాలపైన బాంబులు వేశాయి.

మహిళా సభ ప్రతిపాదనలు : హోచ్‌మిన్ తిరస్కృతి

హాంగ్‌కాంగ్ నవంబరు 3—వియత్నాం సమస్యపై మహిళా కాంగ్రెస్ వారు చేసిన ప్రతిపాదనలను ఉత్తర వియత్నాం అధ్యక్షుడు హోచ్‌మిన్ త్రోసిపుచ్చుతూ తాము పోరాటం మాత్రమే వియత్నాం పోరాటం అంతం కాగలదన్నారు.

రష్యాపై అల్బేనియా విమర్శ

వియన్నా నవంబరు 3—వియత్నాంపట్ల రష్యా విధానాన్ని అల్బేనియా నిన్న విమర్శిస్తూ అమెరికన్ దురాక్రమణకు సోవియెట్ యూనియన్ స్వేచ్ఛ కల్పిస్తున్నదని ఆరోపించింది.

అల్బేనియా కమ్యూనిస్టు నాయకుడు హోక్సా ఈ విమర్శ చేశారని అల్బేనియా వార్తాసంస్థ తెలిపింది.

చైనా సాంస్కృతిక విప్లవాన్ని అయన ప్రశంసించినట్లు కూడా ఈ వార్తాసంస్థ తెలిపింది.

గస్తీ పోలీసులతో జరిగిన సంఘర్షణలో పాక్ పౌరుని మృతి

నాడియా జిల్లాలో

కలకత్తా, నవంబర్ 3—నాడియా జిల్లాలోని బి.ఓ.పి. సికార్‌పూర్‌లోని పరిహద్దు గస్తీ పోలీసులు కన్న అక్రమరవాణాదారుల కాల్పులు జరపగా, ఇండియా భూభాగంలోకి అక్రమంగా ప్రవేశించిన పాక్ పౌరుడు మరణించినట్లు బి.ఎస్.ఎఫ్ వారు తెలిపినట్లు చిన్న ఇక్కడకు అందిన వార్త ద్వారా తెలుస్తున్నది.

కొంతమంది పాక్ పౌరులు మరణాయుధాలను దరించి, రాజీనగర్‌దార్ నుంచి ఇనుము వంటకు రీతిమీద పోతుండగా గస్తీ పోలీసులు అడ్డగించారని, అయితే పాక్ పౌరుడు వీరిపై దాడి జరిపారని తెలుస్తున్నది.

అప్పుడు గస్తీ పోలీసుల ఆత్మరక్షణార్థం కాల్పులు జరిపారు.

మాంట్రియల్-మాస్కో విమానం సర్వీస్ ప్రారంభం

మాస్కో, నవంబర్ 3—చిన్న మాంట్రియల్, మాస్కోలమధ్య కొత్త విమానం సర్వీసు ప్రారంభమైంది.

"ఎయిర్ కెనడా" వారి మొదటి రిజర్వేషన్ విమానం 80 మంది ప్రయాణీకులతో నిన్న ఇక్కడికి చేరుకున్నది.

శుక్రవారం నాడు పోడాయెట్ టి. యు. 114 విమానం మాస్కోనుంచి బయలుదేరి మాంట్రియల్ వెళుతుంది.

ఎయిర్ కెనడాకు పోడాయెట్ "ఎయిర్ ఫ్లాట్" సంస్థకు మధ్య జరిగిన ఒప్పందం ప్రకారం ఈ కొత్త సర్వీసు ప్రారంభమైంది. ఈ ఒప్పందంపై 1966 సంవత్సరారంభంలో మాస్కోలో సంతకాలు జరిగాయి.

కృష్ణాజిల్లా పరిషత్తు సమావేశం వాయిదా

బందరు, నవంబరు 3—చిన్న పాయంత్రము జరగవలసిన కృష్ణాజిల్లా పరిషత్తు సమావేశాన్ని కోరంలేనందువల్ల వాయిదా వేశారు. జిల్లాలో రకరకాల పౌరసత్వాలు పెట్టడంవల్ల చాలా మంది సభ్యులు హాజరు కాలేకపోయారు.

ఉఫ్రుల్ డివిజన్‌లో అజ్ఞాత నాగాల విద్రోహ చర్యలు

పాకిస్తాన్ ప్రోద్బలంతో జరుగుతున్నట్టు మణిపూర్ ఆర్థిక మంత్రి ప్రకటన

ఇంఫాల్, నవంబర్ 3—మణిపూరులోని ఉఫ్రుల్ పరిధిలోని అజ్ఞాత నాగాల విద్రోహ కార్యకలాపాలు మరింతగా హెచ్చాయని, పాకిస్తాన్ ప్రోద్బలంతో మిజో విద్రోహులతో కొత్తగా ఉఫ్రుల్ అజ్ఞాత నాగాలు ఈ దుష్కార్యాలకు పాల్పడుతున్నట్టు మణిపూర్ ఆర్థికమంత్రి శ్రీ ఎమ్. ఆర్. సోమ్‌కుమార్ తెలియజేశారు.

ఇరవై మూడు వందలమంది మిజో విద్రోహులు రూర్పుపాకిస్తాన్‌నుంచి ఆయుధ సామగ్రిని సమకూర్చుకొని వర్షాలు రాగానే అయన ప్రకటించారు.

శ్రీమతి రామ్ దులారి దేవి కాలధర్మం

శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి తల్లి

న్యూఢిల్లీ, నవంబర్ 3—శ్వర్గీయ లాల్ బహదూర్ శాస్త్రి తల్లి శ్రీమతి రామ్ దులారిదేవి నేటి మధ్యాహ్నం యిక్కడ కాలధర్మం చెందారు.

ఆమె వయస్సు 85 సంవత్సరాలు.

తుంగభద్రవద్ద వలల ఉత్పత్తికేంద్రం

జపాన్, పశ్చిమ జర్మనీ సహాయంతో నిర్మాణం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

బళ్ళారి, నవంబరు 3— తుంగభద్ర ప్రాంతంలో చేపలవలలు ఉత్పత్తిచేసే కర్మాగారాన్ని స్థాపించనున్నారు. ఈ కర్మాగార నిర్మాణానికి జపాన్, పశ్చిమ జర్మనీలనుంచి యంత్రాలను సరఫరా చేసుకోవడం జరుగుతున్నది.

ఇందులో పాతరకం మడిగల వలలు, ఆధునిక మడిలేని వలల ఉత్పత్తి కాగలవు. రాష్ట్ర మత్స్య శాఖకు ఈ వలలను సరఫరా చేయనున్నారు.

కర్మాగారం యాజమాన్యం నిర్వహణకు బెంగుళూరులోని సాంకేతిక విద్యా సంస్థ అధ్యాపకుడు శ్రీ టి. వి. మూర్తిస్వామిని వలల తయారీ కార్యక్రమంలో తర్ఫీదు పొందడానికి మైసూరు రాష్ట్ర ప్రభుత్వం దోకిమో పంపినది.

నందిగామ నుంచి ఇండిపెండెంటు అభ్యర్థి పోటీ

విజయవాడ, నవంబరు 3—వచ్చే జనవరి ఎన్నికలలో కృష్ణాజిల్లా నందిగామ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఇండిపెండెంటు అభ్యర్థిగా పోటీ చేయనానికి శ్రీ దమ్మాపాటి వెంకటేశ్వరరావు నిర్ణయించుకొన్నారు.

శ్రీ దమ్మాపాటి వెంకటేశ్వరరావు నేడొక ప్రకటన చేస్తూ, అన్ని ప్రతిపక్షాల సహకారాన్ని పొందిన కాంగ్రెసుమీద కొంతకాలంపాటు ప్రతిపక్ష స్థానంలో ఉండవలెనన్నే ప్రయత్నంలో భాగంగా వచ్చే ఎన్నికలలో తాను ఇండిపెండెంటు అభ్యర్థిగా పోటీచేయదలచినట్లు తెలియజేశారు.

అంతర్వంశీయుల ప్రమత్తం అమలులో వున్న కానూనులను సమన్వయపరచే విధానాన్ని పరిశీలించడానికి ఒక కమిటీని నియమించాలని మహారాష్ట్ర ప్రభుత్వం ఏర్పరచినట్లు బొంబాయి వార్త.

మద్రాసుకు తుపానుదెబ్బ

హార్బర్ సమీపంలో పెనామనౌక విధ్వంసం

మద్రాసు, నవంబర్ 3—

నేటి ఉదయంనుంచి వంద కిలోమీటర్ల వేగంతో వీస్తున్న పెను తుపాను తాకిడికి పెనామా నౌక "ప్రోగ్రెస్" మద్రాసు హార్బర్‌కు ఉత్తరదిశలో వున్న ఒక పర్వతానికి ఢీకొని రెండు ముక్కలుగా విరిగిపోయింది.

నౌకలోవున్న పిల్లలు అంతా క్షేమంగా వున్నారనీ, వర్తకాన్ని రక్షించి ప్రయత్నిస్తోందని నౌకను వారింకా అందిపెట్టుకునే వున్నారు. ఇదివరకే లైఫ్ బోట్లనైనా క్రిందకు దింపడానికి వారికి సాధ్యం కావడంలేదు.

మద్రాసు అటుపోర్టు తీరంగా వెళ్ళుచున్న పెనుగాలి వీస్తున్నందువలన రక్షణ నౌకలు ఆ నౌకను చేరుకొనడానికి చేసిన ప్రయత్నాలు ఫలించలేదు.

"మేరీ హోప్" అనే మరొకనౌక, పెను తుపాను తాకిడికి మద్రాసు హార్బరుకు దక్షిణంగా ఒడ్డు వద్దకు వట్టికట్టు తెలియవచ్చింది.

అపాయకర పరిస్థితిలో వున్నట్లు తెలియజేసి సహాయం కోసం ఆ నౌకనుండి సందేశం తర్జుమాకు అందింది.

రెండు నౌకలలోని వైర్‌లెస్ పనికరాలు పూర్తిగా ధ్వంసమైనట్లు అధికారులు తెలియజేశారు.

విద్యుద్ఘాతంవల్ల ఒకవ్యక్తి మృతి

దక్షిణ మద్రాసులో రోడ్డుకు అడ్డంగా పరివున్న ఒక తీగెపై పొరపాటున కాలు పడిన ఒక వ్యక్తి విద్యుద్ఘాతం వల్ల నేడు ఉదయం మృతిచెందాడు.

దక్షిణరీజ్‌లో పోర్‌షోర్ ఎస్టేటులోకి సముద్రజలాలు ప్రవేశించాయి. మైనింగ్ రోడ్డు ప్లాట్లలోని నివాసులు మరికొన్ని ప్రాంతాలకు తరలివెళ్ళారు.

మౌంట్‌రోడ్డులో ఈదురు గాలి వడికి ఇరువైపులా వున్న మామిడి వంద మహావృక్షాలు వరదకు కొట్టుకుపోయాయి.

* * *

మద్రాసు, నవంబర్ 3— మద్రాసు నగరంలో నేటి ఉదయం నుంచి వానజల్లుతో కూడిన పెనుగాలి వీస్తున్నది. ఉదయం 11 గంటలకు పెనుగాలి ఉధృతం గంటకు వంద కిలోమీటర్ల వేగంతో వున్నది.

ఉదయం 11 గంటలకు తుపాను నాగపట్టణానికి తూర్పుగా 230 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై వున్నదని, నేటి సాయంత్రానికి మద్రాసు-కడలూరుల మధ్యగల తీరాన్ని దాటిపోవచ్చునని వాతావరణ పరిశోధక శాఖాధికారులు తెలియజేశారు.

నిన్న రాత్రి రెండు గంటలనుంచి దారాపాతంగా వర్షం కురుస్తున్నందువల్ల నగరంలోని అనేక వర్షపు ప్రాంతాలు జలమయమయ్యాయి. పెనుగాలివల్ల నగరంలో కొన్ని ప్రాంతాలలో విద్యుత్శక్తి సరఫరా ఆగిపోయింది.

పెక్కు ప్రాంతాలలో పెద్దపెద్ద చెట్లు సమూలంగా పెకిలివచ్చి రోడ్లమీద అడ్డంగా పడిపోయాయి. అందువల్ల రోడ్లమీద రాకపోకలను ఇతర మార్గాలగుండా మళ్ళించవలసి వచ్చింది.

తుపానువల్ల మద్రాసు అసెంబ్లీ కట్టిన కాలానికన్నా రెండు గంటలు ముందుగా రాయవా వేశారు. సెక్రటేరియెట్ అసిమలన నేటి మధ్యాహ్నం మూసివేశారు.

టెలిఫోన్, టెలిగ్రాఫ్, వార్తా సౌకర్యాలకు ఆటంకం

తుపాను ఉధృతంవల్ల నగరంలో టెలిఫోన్, టెలిగ్రాఫ్, వార్తా సౌకర్యాలకు అవరోధం ఏర్పడింది.

దక్షిణ మద్రాసులో పరదకు గురియైన ప్రాంతంలో సైన్ కర్వీసు స్క్వాడ్ హడావుడిని తరలించడమైంది.

పెయింట్ థామస్ హోటలులో వున్న ఖరీదైన అనువత్రిలో కొంతభాగం తుపానుకు కొట్టుకుపోయింది.

కోస్తా ఆంధ్రప్రదేశ్‌లో భారీ వర్షాలు పడే సూచన

మద్రాసు, నవంబరు 3 —

మద్రాసుకు ఆగ్నేయ దిశగా 150 కిలోమీటర్లు దూరంలో కేంద్రీకృతమై వున్న తుపాను మరింత ఉధృతమైనట్టు మీనంబాకంలోని వాతావరణ పరిశోధక కార్యాలయం ప్రకటించింది.

నేటి మధ్యాహ్నం వెలువడిన వాతావరణ సూచన ప్రకారం తుపాను వాయవ్యదిశగా మరలి నేటి సాయంత్రానికి కోస్తాను దాటగలదని తెలుస్తున్నది.

ఈ తుపాను ఉధృతం వల్ల మద్రాసులోను ఆంధ్రప్రదేశ్ కోస్తా ప్రాంతంలోను మరికొంత రోజులలో భారీగా వర్షాలు పడే సూచనలున్నాయి.

కడపజిల్లా కాంగ్రెసు అభ్యర్థుల జాబితా

శ్రీ వై. ఆదినారాయణరెడ్డి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

తిరుపతి, నవంబరు 3 — కడపజిల్లా కాంగ్రెసు కమిటీ వ్యవహారం గురించి పార్లమెంటు సభ్యుడు శ్రీ వై. ఆదినారాయణరెడ్డి తిరుపతిలో మాట్లాడుతూ, కొన్ని పత్రికలలో ప్రకటించినట్లు కడపజిల్లా కాంగ్రెసు అర్హత కమిటి సమావేశం జరగలేదన్నారు.

"జిల్లాలోని 36 మంది అర్హత కమిటి సభ్యులలో 28 మంది సభ్యులు, జిల్లాపరిషత్తు చైర్మన్, 13 సమితుల అధ్యక్షులలో రెండు సమితుల అధ్యక్షులు కలసి రామవరం ఉపఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థులుగా ఈ కింద వారిని సూచిస్తూ రాష్ట్ర కాంగ్రెసు ఎన్నికల సంఘానికి వినతిపత్రం సమర్పించారు. పత్రికలలో ఇదివరకు ప్రకటించిన వార్తలు వాస్తవం కాకపోవు." అని అయన తెలియచేస్తూ ఈ కింది జాబితాను ప్రకటించారు :

లోకసభ

కడప : శ్రీ వి. బలిరెడ్డి, రాజంపేట : శ్రీమతి టి.ఎన్. అనసూయాదేవి, లేక శ్రీ తె. చంద్రశేఖరం, లేక శ్రీ ఇ. ఎల్లారెడ్డి.

అసెంబ్లీ

రాయచోటి : శ్రీ ఎం. కృష్ణారెడ్డి, లేక శ్రీ టి. చంద్రశేఖరరెడ్డి, లక్కిరెడ్డిపల్లె : శ్రీ ఆర్. రాజగోపాల్‌రెడ్డి, జమ్మలమడుగు: శ్రీ టి. వరదసింహారెడ్డి, ప్రొద్దుటూరు : శ్రీ వి. ఎర్రమనిరెడ్డి, లేక శ్రీ ఎం. మదర్షవలిరెడ్డి, పులివెందుల : శ్రీ బి. బలిరెడ్డి, లేక శ్రీ ఎస్. వెంకటరెడ్డి, కమలాపురం : శ్రీ ఎల్. గోవిందరెడ్డి, లేక శ్రీ ఆర్. వీరారామయ్య, జమ్మలమడుగు : శ్రీ వి. వీరారెడ్డి, రోదూరు : శ్రీ జె. రామలింగారెడ్డి, లేక శ్రీ ఎం. పద్మన్న, మైదుకూరు : శ్రీ ఎస్. వి. నాగిరెడ్డి, లేక శ్రీ ఎం. చంద్రశేఖరరెడ్డి, లేక శ్రీ కందుల నారాయణరెడ్డి, రాజంపేట : శ్రీ వి. పార్థసారథి, కడప : శ్రీ వి. శివయ్య, లేక శ్రీ హయ్యర్ పాషా.

శాసనసభ్యులకు తిరిగి టిక్కెట్లు

అర్హతలనుబట్టి పరిశీలించాలని శ్రీ సుబ్బారెడ్డి సూచన

హైదరాబాద్, నవంబర్ 3—

ఇప్పుడు శాసనసభ్యులుగా వున్నవారికి తిరిగి టిక్కెట్లు యిచ్చే విషయాన్ని వ్యక్తిగతంగా వారి వారి అర్హతలను బట్టి పరిశీలించాలని పరిశీలకవర్గం నాయకుడు శ్రీ ఎ. పి. సుబ్బారెడ్డి నేడు తెలిపారు.

పత్రికాప్రతినిధులతో ఆయన ప్రసంగిస్తూ ఇప్పటి శాసనసభ్యులలో మూడింటనుకనడం మంది సభ్యులు రిటైన్ కావడానికి తద్దేశించబడిన మార్గాలను తాము క్షుణ్ణంగా అధ్యయనం చేయదలచామన్నారు.

వ్యక్తిగతంగా వారి వారి అర్హతలను బట్టి ఈ విషయాన్ని పరిశీలించాలని అయితే ఈ కారణంగానే ఇప్పటి శాసనసభ్యులలో ప్రతి ఒక్కరి కృషిని గురించి పార్టీ నాయకులైన ముఖ్యమంత్రి వివరంగా తెలిపాలని, దానిబట్టి ఎవరిని రిటైన్ కావాలని కోరవచ్చునో నిర్ణయించుకోవడానికి అవకాశం వుండగలదని తాము పి. సి. సి. అధ్యక్షులకి సూచించామన్నారు.

అర్హత మాత్రమేగాక ఎన్నికలలో గెలుపొందగల స్థోమతను కూడా ముఖ్యమైన విషయంగా పరిగణించాలని ఆయన అన్నారు.

నిన్న ప్రదేశ్ ఎలెక్షన్ కమిటీ సమావేశం నుంచి నపుంసకవర్గం వాకౌట్ చేసింది.

సమావేశానికి తిరిగి హాజరు కావాలో, అవసరం లేదో ఇంకా ఈ వర్గం నిర్ణయించుకోవలేదు.

కాగా ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, పి. సి. సి. అధ్యక్షులు శ్రీ తిమ్మారెడ్డి కూడా నిరాశవల్లనో వెళ్ళనందున వేటికి ఏర్పాటైన ప్రదేశ్ ఎలెక్షన్ కమిటీ సమావేశం రేపటికి వాయిదా పడింది.

తుంగభద్ర కాల్వకు తరచుగా గండ్లు

శ్రీ విజయభాస్కర రెడ్డి ఆందోళన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కర్నూలు, నవంబరు 3— అధికారుల నిర్లక్ష్యం వైఖరి కారణంగా తుంగభద్ర వల్లపు కాల్వకు ఇటీవల తరచుగా గండ్లు పడడంపై కర్నూలు జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ విజయభాస్కరరెడ్డి ఆందోళన వెలిబుచ్చారు. జరిగిన పర్యటన గైడ్ పరంగా ఇంజనీరింగు పిల్లలంది జాప్యం చేస్తున్నారని ఆయన పత్రికా ప్రతినిధుల సమావేశంలో వివరించారు.

ఈ విధంగా జరగడానికి కారణం టీబీ ఇ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు మైసూరు రాష్ట్రానికి చెందిన వారు కావడమేనని ఆయన అభిప్రాయం వెలిబుచ్చారు.

గత పంట కాలంలో ఈ కాల్వకు పీడ సాధుకు గండ్లు పడి అయకట్టు ప్రాంతంలో అమకొన్న రాబడి బాగా దెబ్బతిన్నదని ఆయన వివరించారు.

తుంగభద్ర రివెన్ కంట్రోల్ బోర్డును పునర్నిర్మించాలని, టీబీ ఇంజనీరు గా అంధ్ర, మైసూరు ప్రాంతాలవారిని ఒక్కొక్కసారి ఒక్కొక్కరివిగాని, లేక ఈ రెండు రాష్ట్రాలకు చెందని వారివిగాని నియమించాలని ఆయన సూచించారు.

చిన్న అంశాలే రాష్ట్రీయ సంపదభివృద్ధికి అవసరమైన సాధనాలు అవుతవి



అహోరాత్రుల్తిని అధికం చేయడమే రాష్ట్రీయ సమస్యగా వున్నది. దీనిని సాధించడానికి, చిన్న డీసెల్ ఇంజన్‌యొక్క వుపయోగం యెంతో ముఖ్యమైనదిగా వుంటున్నది.

మైకో—డీసెల్ ఇంజనుకు హృదయంవంటి అన్ని రకములైన ఫ్యూయల్ ఇంజక్షన్ ఎక్విప్మెంట్లను భారతీయ వ్యవసాయానికి సరిపడునట్లుగా తయారు చేస్తున్నది.

మైకో ఉపకరణములు, ఉన్నతమైన క్రమపద్ధతిలో నిర్మింపబడి నిశిత పరీక్షలకు, సరియైన ప్రమాణానికి లోనై, నాణ్యమైనట్టివిగానూ, సమర్థమైనట్టివిగానూ నిర్ణయింపబడినవి.

సమర్థమైన మైకో ఉపకరణములను పాటి రాష్ట్రీయ సంపదాభివృద్ధికి తోడ్పడండి.

మైకో కృషి ఉన్నత వ్యవసాయానికి

MICO LICENCE BOSCH

మోటార్ ఇండస్ట్రీస్ కంపెనీ లిమిటెడ్, బెంగళూరు

విక్రయశాలలు :
కలకత్తా - 18 (W.B.) 79, కార్నర్ అపర్సెంట్ రోడ్డు, పూర్వ.
కలకత్తా - 16 : 91A, పార్క్ స్ట్రీట్.
మద్రాసు - 2 : 1 155, నాలా రోడ్డు.
న్యూఢిల్లీ - 1 : హనుమాన్ రోడ్ ఎంటర్‌ప్రైజెస్ కంపెనీ, 29A/1, అనంత్ లాల్ రోడ్డు.

"పార్లమెంటరీ కమిషనర్" : బ్రిటిష్ ప్రజల హక్కుల రక్షణకు ప్రత్యేకాధికారి

బ్రిటన్ పౌరుల హక్కులను పరిరక్షించి, కేంద్ర ప్రభుత్వ శాఖల లోపం కారణంగా జరిగే అన్యాయాలను దర్యాప్తుచేసే "పార్లమెంటరీ కమిషనర్ ఫర్ అడ్మినిస్ట్రేషన్" అనే కొత్త అధికారి నియమితులు కానున్నారు.

పౌరులను పరిపాలించే అధికారాలు, మంత్రులు వీరా మిగతా అధికారులకు సంబంధించిన వత్రాలను రాజకీయం చేయనివిధంగా అడిగితే అధికారాలు పార్లమెంటరీ కమిషనర్ ఫర్ అడ్మినిస్ట్రేషన్ వుంటవి, అన్యాయం జరిగినదని విదితమయ్యే సందర్భాలలో తగిన సంతృప్తి కలిగించేవిధంగా ప్రభుత్వ శాఖల వ్యవహరించలేదని భావించే పక్షంలో ఆ సంగతిని పార్లమెంటుకు నివేదించే అధికారంకూడా ఈ అధికారికి వుంటుంది.

ఈ అధికారిని బ్రిటన్‌లో "ఓంబుడ్స్‌మన్"గా వ్యవహరించడం పొరపాటవుతుంది. "ఓంబుడ్స్‌మన్" అనే పదం పరుషమైనదిగనుక పేరుకోసం వుంటలేదు ఉండవచ్చునేమో కాని అలా ఉండడం పొరపాటేనవడంలో సందేహంలేదు.

స్కాండినేవియాలో అమలవుతున్న పద్ధతులను, ఈ అధికారిని గురించి బ్రిటన్ పెద్దలకన్న ఉద్యోగులకు తేలాలను లార్డ్ పెన్సిలెంట్ ఆఫ్ ది కౌన్సిల్ శ్రీ పిర్సీ కావ్‌మన్ వివరించేవి వున్నారు. ఈ పదవి యావత్కాధికారమిస్తే ఉద్యమ కావ్‌మన్ పదవిలో ఆక్టోబరు 1964 ప్రతిపాదించిన వందస్వరాలో శ్రీ క్రాస్‌మన్ ప్రసంగించారు. ఈ బిల్లు రెండవసారి చదివిన వాదప్రతివాదాలు లేకుండా జరిగింది.

తమ శాఖల పర్యవేక్షణకు మంత్రులు బాధ్యతవహించాలని పార్లమెంటులో స్పీకర్‌లో ఓటర్లు కోరుతున్నారు. ఏదైతే అధికారులు మంత్రులకు బాధ్యత వహించేవారు కారన్నమాట.

పరిపాలనలో కమిషనర్ వ్యవహారం పార్లమెంటు పెత్తనాన్ని వ్యక్తం చేసే కరోర ఏర్పాటు. ఇటువంటివారు అమలు జరపడంలో పార్లమెంట్ పర్యవేక్షించిన సాధారణ ప్రభుత్వ విధేయత వివరిస్తున్నది.

బ్రిటన్‌లో ప్రజలు తమ కష్టాలను ప్రతిపాదించే వేదిక పార్లమెంట్. ఈ సందర్భంలో పార్లమెంట్ పద్ధతులు హక్కులను అందించే కొత్త వ్యవస్థను ఏర్పాటుచేయడం ప్రభుత్వం ఉద్దేశంకాదు. పౌరులు ఎదురిస్తున్న కష్టాలలో ఇంకా ఎక్కువప్రయోజనకరంగా ఉపయోగపడే పరికరాన్ని పార్లమెంట్ పద్ధతులకు అందచేయడమే ప్రభుత్వ ధ్యేయం.

అదనగా ఈ కొత్త కమిషనర్ కామన్స్ సభ అధికారులలో ఒకరుగా పనిచేయడు. అంటే పౌరులు విడివిడిగా తమ ఫిర్యాదులను మొదట పార్లమెంట్ పద్ధతులకి చెప్పుకోవాలి. పార్లమెంట్ పద్ధతిని కోరితే మాత్రమే ఈ కమిషనర్ కార్యరంగంలోకి దిగుతాడు. పార్లమెంట్ పద్ధతుల ఇప్పుడున్న హక్కులలో కేవలం హామీని తీరించేయడు. తమ శాఖలోపలే పరిష్కరించే మంత్రులను ఈ కొత్త అధికారి ఎట్టి సందర్భాలలో ప్రశ్నించగలడనే ప్రశ్నకు సమాధానం ఇంకా దొరకలేదు. విదేశీ వర్తకులకు సంబంధించిన సమస్యలను పార్లమెంట్ పద్ధతులు ప్రస్తావించే సౌకర్యం ఇప్పుడు కూడా వుంటుంది.

ఇక్కడ ఒక ముఖ్యమైన సంగతిని గమనించాలి. ప్రభుత్వ శాఖల ప్రస్తుత నిర్వహణ గురించి విమర్శన పద్ధతిలోకంగా పార్లమెంటరీ కమిషనర్ ఫర్ అడ్మినిస్ట్రేషన్ నిదానిని ఏర్పాటు చెయ్యాలని ప్రభుత్వం సంకల్పించడంలేదు. ఏర్పాటుకు ఎక్కువైన పరిశీలనగా ఈ పదవిని ప్రభుత్వం ఏర్పాటు తీస్తున్నదని కూడా భావించడం లేదు. ప్రభుత్వ నిర్వహణలో కడాయిని, కష్టాలకీరా సంప్రదాయాలను పూర్తిగా మార్చేస్తున్నారన్న నమ్మకం ప్రభుత్వానికి వున్నది.

అయితే ఈ కమిషనర్ వ్యవహారం, ఈ అధికారి పదవి ప్రభుత్వశాఖల పని ప్రణాళికను ఎక్కువచేసి పరిపాలన ఇంకా ఎక్కువ సమర్థవంతంగా జరగడానికి దోహదపడతాయని ప్రభుత్వం అభిప్రాయపడింది.

కొత్త పద్ధతులు

పార్లమెంటేరియన్లు, ఎటువంటి కూడా కొత్తలకు ఆస్కారం కలగకుండా అనేక ఏర్పాట్లు జరిగాయి. ప్రభుత్వ శాఖలలో ఏదో ఒక శాఖలోపాల కారణంగా పౌరులలో ప్రతి ఒక్కరికి వంతవించే కష్టనష్టాలకు పరిహారం ఇవ్వడం సాధ్యపడకలేదు ప్రభుత్వం గుర్తించింది.

ఈ కొత్త పద్ధతులను కానానే కేంద్ర ప్రభుత్వానికి మాత్రమే పరిమితం చేశారు కారణం-దాని వ్యవహారాలను పర్యవేక్షించడమేగాక, అంత సమర్థవంతంగాని "పరికరాలకి" ఉదుకు వదునైన పరికరాన్ని పార్లమెంటు పద్ధతులకు అందించేయవలసిన ప్రభుత్వం వంకలిస్తుందనుకోవడమే.

మరొక సంగతి—"అన్యాయం" అనే పదాన్ని పరిమితార్థంలో ప్రభుత్వం ఉపయోగించలేదు. నష్టం, కష్టం వంటివి మాత్రమేకాక-అసమర్థ ప్రభుత్వ శాఖ పనుల వల్ల వుత్పన్నమైన నష్టాలు కూడా ఈ కమిషనర్ విచారించాలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్నది కనుకనే "అన్యాయం" అనే పదానికి విస్తృత అర్థం ఇవ్వడమైనది.

మొదటి కమిషనర్‌గా సర్ ఎర్మాండ్ కాంప్టన్ వ్యవహరిస్తారని ప్రధాన మంత్రి శ్రీ హెరాల్డ్ విల్సన్ ఇటీవలే ప్రకటించారు. సర్ ఎర్మాండ్ వయస్సు 80 వంతత్సరాలు. కామన్ప్‌ట్రోలర్, ఆడిటర్ జనరల్‌గా పనిచేసిన గత ఎనిమిది సంవత్సరాలుగా పార్లమెంటు పద్ధతుల గౌరవాభిమానాలను సర్ ఎర్మాండ్ సంపాదించి వున్నారు.

విశాఖలో ఉక్కు ఫ్యాక్టరీకి ఉపసంఘం సుముఖత

నిధులు లభ్యంకాగానే చతుర్థ ప్రణాళికలో ప్రాథమిక చర్యలు ప్రారంభించాలని సూచన

న్యూఢిల్లీ, నవంబర్ 2—

అయిదవ ఉక్కు కర్మాగారం స్థాపన విషయంలో వివిధ రాష్ట్రాల వాదనలను పరిశీలించడానికి నియమించిన కేంద్ర మంత్రివర్గం ఉపసంఘం ఇతర ప్రాంతాలకంటె విశాఖపట్నంపట్ల సుముఖతను వ్యక్తపరచినట్టు తెలుస్తున్నది.

అయితే ఫ్యాక్టరీ స్థాపనకు సంబంధించిన పనిని మాత్రం నాల్గవ ప్రణాళికలో నిధులు లభ్యమైనప్పుడు ప్రారంభించాలని స్పష్టపరచారు.

వనరులు లభించిన పక్షంలో హోస్పేట్, సేలంలలో ఉక్కు ఇనుము ఫ్యాక్టరీలను స్థాపించాలని, ఇదే అరవ. పీడవ ఉక్కు ఫ్యాక్టరీల స్థాపనకు ప్రాతిపదిక కాగలదని ఉపసంఘం సిఫారసు చేసినది.

ఉపసంఘం నేడు, నిన్న రెండు పర్యాయాలు సమావేశ మయినది.

సిఫారసులను రేపు కేంద్రమంత్రి వర్గానికి సమర్పిస్తారు. దాని తరువాత పార్లమెంటులో ప్రకటన చేయవచ్చు.

నిధులు లభించినప్పుడు విశాఖపట్నంవద్ద ఫ్యాక్టరీ స్థలం మరమత్తు ప్రారంభిస్తారు. కోక్ కొలిమిని, బ్లాస్ట్ కొలిమిని స్థాపించాలని సిఫారసు చేశారు.

అయిదవ ప్రణాళికలో ఉక్కు ఫ్యాక్టరీ స్థాపనకు ఈ ఏర్పాట్లు ప్రాతిపదికగా వుండగలవు.

నాల్గవ ప్రణాళిక ముసాయిదాలో అయిదవ. అరవ ఉక్కు ఫ్యాక్టరీల స్థాపనకు సంబంధించిన "ప్రాథమిక పనికి" 30 కోట్లు కేటాయించారు.

15 లక్షల టన్నుల శక్తిగల అయిదవ ఉక్కు ఫ్యాక్టరీ స్థాపనపై కదలిన 16 నెలలుగా కేంద్రం నిర్ణయం గైకొనలేదు.

ఆంగ్లో-అమెరికన్ నివుణుల సంఘం 1965 జూన్ 25 వ ప్రభుత్వానికి సాంకేతిక నివేదికను సమర్పించడం జరిగినది. విశాఖపట్నం తీరప్రాంతం ఉక్కు ఫ్యాక్టరీ స్థాపనకు అనువైనదని సిఫారసు చేశారు.

హోస్పేటవద్ద మరొక ఉక్కు ఫ్యాక్టరీ స్థాపనకు హెచ్చు అవకాశమున్నట్టు కూడా సిఫారసు చేయడం జరిగినది.

మూడు ప్రాంతాలలోని ఆయా స్థలాలను పరిశీలించ వలసిందిగా నిపుణుల సంఘాన్ని కోరారు. వీటిలో రెండింటిని సూచించ వలసినదిగా ప్రభుత్వం కోరినది.

రైలడిల్లా, విశాఖపట్నం, గోవా, హోస్పేట్, సేలం, నెల్లిలలను పరిశీలించ వలసినదిగా కోరింది.

సేలం, నెల్లి ప్రాంతంలో ఉక్కు ఫ్యాక్టరీ స్థాపన జరిగితే ఇతర ప్రాంతాలకంటె మాటికి 35 వంతులు హెచ్చుగా వుండగలదని నిపుణుల సంఘం పేర్కొన్నది.

ఇందుకు కారణం కాకిరాయి ఎగుమతి. ఫ్యాక్టరీ నిర్వహణ వ్యయం కారణంగా పేర్కొన్నారు.

అయినప్పటికీ ఈప్రాంతంలో ఫ్యాక్టరీని స్థాపించడం అవసరమనే అభిప్రాయాన్ని వ్యక్తపరచారు. ఉక్కు ఫ్యాక్టరీల ఉత్పత్తులను రక్షణశాఖలో వంపిణీకి ఇది తోడ్పడగలదని ఇందుకు కారణంచూపించారు (యు.ఎన్.ఐ.)

ఉక్కు ఫ్యాక్టరీకై ఆందోళన

నర్సీపట్నం రైలు స్టేషన్ భవనానికి నిప్పు

నర్సీపట్నం, నవంబర్ 2— సుమారు రెండు సంవత్సరాలుగా నర్సీపట్నం స్టేషన్‌పై ఆందోళనతో దాడిచేసి స్టేషన్ భవనానికి నిప్పు పెట్టారు.

భట్టిప్రోలులో

భట్టిప్రోలు, నవంబరు 2. భట్టిప్రోలులో కూడా సుమారు 600 మంది ప్రదర్శకులు స్టేషన్‌పై దాడిచేసి విశేష నష్టం కలిగించారు.

సింగరాయకొండ సమీపంలో చెక్‌పోస్టు లూటీ

సింగరాయకొండ సమీపంలోని వావిలేటిపాడు సివిల్ సప్లయిస్ చెక్‌పోస్టును ప్రదర్శకులు లూటీచేశారు. పోలీసులు హుటాహుటిని అక్కడకు వెళ్ళి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు.

శ్రీప్రత్తి శేషయ్యచే దీక్ష కొనసాగింపు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 2 — విశాఖపట్టణంలో ఉక్కు ఫ్యాక్టరీని స్థాపించాలని ఇక్కడ సెక్రటేరియట్‌వద్ద ఆమరణ నిరాహార దీక్ష పూనిన శ్రీ ప్రత్తి శేషయ్య నేడు రెండవనాడు తమ దీక్షను కొనసాగిస్తున్నారు.

ఉక్కుఫ్యాక్టరీ కోసం 24 గంటలపాటు పానుతూరిగా పరిశ్రమదీక్ష సాగిస్తున్న విద్యార్థుల రెండవబృందం నేడు తమ దీక్ష ప్రారంభించారు.

స్వర్ణ నియంత్రణ ఉత్తర్వులకు సవరణలు

న్యూఢిల్లీ, నవంబర్ 2— బంగారం కంట్రోల్ ఉత్తర్వులకు కేంద్రప్రభుత్వం నేడు సవరణలు ప్రచురించింది. ఈ సవరణల ప్రకారంతక్షణమే ఎన్ని వన్నెల బంగారాన్ని అయినా అరరణాలకు ఉపయోగించవచ్చు.

14 కార్యాలయ విభాగపనుల రద్దుచేయాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని గురించి గత సెప్టెంబర్‌లోనే ప్రకటించారు.

బంగారం కంట్రోల్ ఉత్తర్వులకు సంబంధించి దేశరక్షణ విభాగపనులను సవరిస్తూ ప్రభుత్వం చేసిన ప్రకటన ప్రకారం ఆర్థిక మంత్రి శ్రీ టి.టి.కృష్ణమాచారి నేడు లోక్‌సభలో ప్రవేశపెట్టారు.

హైదరాబాద్ వాటర్ వర్క్సు యూనియన్ వారి సమ్మె

హైదరాబాద్, నవంబరు 3—హైదరాబాద్ వాటర్ వర్క్సు యూనియన్ వారు ఇంజనీరింగ్ పర్యవేక్షణకు విరమణగా 17 వ తేదీ మధ్యాహ్నం నుంచి అరు గంటలపాటు సమ్మె చేయనున్నట్టు యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. గోవిందాచారి ప్రకటించారు.

ఆంధ్రలో సంఘటనలు

కాంగ్రెసు వర్కింగ్ కమిటీసభ్యుల ఆందోళన

న్యూఢిల్లీ, నవంబర్ 2 — ఉక్కు ఫ్యాక్టరీ సమస్య పై ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం జరుగుతున్న ఆందోళన పట్ల కాంగ్రెసు వర్కింగు కమిటీ సభ్యులు ఆందోళన వెలిబుచ్చారు.

బీహార్, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాలలో ఆహారపరిస్థితిని గురించి చర్చించడానికి జరిగిన కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సమావేశంలో ఆంధ్ర ప్రదేశ్‌లో ఆందోళనకూడా ప్రస్తావనకు వచ్చింది.

స్థానికంగా వత్తిడులకులోనై కాంగ్రెసు వాదులుకూడా ఈ ఆందోళనలో చేరడం పట్ల వర్కింగ్ కమిటీ సభ్యులు తమ ఆందోళనను వ్యక్తం చేశారు. (యు.ఎన్.ఐ.)

విశాఖకు సైనిక దళాల తరలింపు

హైదరాబాద్, నవంబర్ 2—అత్యవసర పరిస్థితి ఏర్పడిన పక్షంలో సివిల్ అధికారులకు తోడ్పడడానికి సిద్ధంగా వుండేందుకు ముందు జాగ్రత్త చర్యగా కదలిన రెండు రోజులుగా విశాఖలో సైనిక సిబ్బందిని తరలించినట్టు తెలియవచ్చింది.

రైళ్ళు రాకపోకలు దెబ్బతినడం దృష్ట్యా విమానాలలో సైనికులను తరలించారు.

విశాఖ రేడియో కేంద్రానికి నష్టం

మొన్నటిసాయంత్రం నుంచి విశాఖపట్నంలోని ఆకాశవాణి రిలే కేంద్రం పనిచేయడం లేదు. విద్యార్థులు లారీలో ఆకాశవాణి కేంద్రానికి వెళ్ళి 20 కిలోవాట్స్ ట్రాన్స్‌మిటర్ పక్షపరదారని అధికారధ్యాక్ష అందిన సమాచారం ద్వారా తెలియవచ్చింది.

విజయవాడలో బాష్పవాయు ప్రయోగం

నిషేధపుటుత్తర్వులను ఉల్లంఘించి ఊరేగింపుకు జరిగిన యత్నం వైఫల్యం

ప్రదర్శకులను చెదరగొట్టడానికి పోలీసులచే గాలిలో కాల్పులు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) విజయవాడ, నవంబర్ 2—

అఖిలపక్ష బంద్ కార్యాచరణ సమితి అధ్వర్యాన నిర్వహింపబడిన ఊరేగింపును నేటి సాయంత్రం పోలీసు అధికార్లు పాయుధ పోలీసుదళాల సహాయంతో చెల్లాచెదరుచేశారు. కార్యాచరణ సమితి సభ్యుడు శ్రీ జొన్నలగడ్డ రామలింగయ్యను, జిల్లా కమ్యూనిస్టు పార్టీ (మిక్కవాద) కార్యదర్శి శ్రీ దాసరి నాగభూషణరావును అరెస్టుచేశారు.

విజయవాడలో నిషేధపుటుత్తర్వులను ఉల్లంఘించి ఊరేగింపు జరపుతున్న ప్రదర్శకులను చెదరగొట్టడానికి పోలీసులు నేటి సాయంత్రం గాలిలోకి కాల్పులు జరిపారు.

సాయంత్రం నాలుగు గంటల సమయంలో కొత్తపేట అతివాద కమ్యూనిస్టు కార్యాలయంవద్ద ఊరేగింపు కార్యక్రమం నిర్వహించడానికి ఒక సమూహం చేరింది. వెను వెంటనే పోలీసులు వచ్చి గుంపును చెదరగొట్టారు.

చెదిరిపోయిన గుంపులు మరికొంత సేపటికి చేర్చుకొని పామారంగచౌకవద్ద నుంచి ఊరేగింపు కొనసాగించడానికి ప్రయత్నించారు. పోలీసుదళాలు మరల జనాన్ని చెదరగొట్టి కొంతమందిని అరెస్టు చేశారు.

సాయంత్రం 6.30 గంటల ప్రాంతంలో మరుసు నాలుగువేల మంది బందరురోడ్ నుంచి బిషెంట్ రోడ్డుమీదుగా నినాదాలు చేస్తూ ఊరేగుతూ వచ్చారు.

పెర్కంహోటల్ దగ్గర పోలీస్ పాయుధ దళాల ప్రదర్శకులను మరలిపొమ్మనిహెచ్చరించారు. ప్రదర్శకులు అందుకు నిరాకరించి ప్రతిపాదించి రాళ్ళు రువ్వారు.

పోలీసులు బాష్పవాయువును ప్రదర్శకులమీద వదిలినా వారరుచేయకపోవడంతో తుపాకులను గాలిలోకి కాల్చారు. ప్రదర్శకులను లాఠీలతో తరిమారు. ఊరేగింపులో పాల్గొన్న వారందరూ చెల్లాచెదరయ్యారు.

నేడు బంద్ కార్యాచరణ సమితి తలపెట్టిన ఊరేగింపు, బహిరంగసభ భగ్నమైంది.

నేడు కార్యాచరణ సమితి తలపెట్టిన బంద్ విజయవంతమైనట్టుగానే ఇక్కడ వారు భావిస్తున్నారు.

నేటి సాయంత్రం బంద్ కార్యకర్తలను 40 మందిని పోలీసులు అరెస్టు చేశారు.

పోలీసు అధికార్లు అత్యధిక శ్రద్ధతో సమయస్ఫూర్తిగా వ్యవహరించడంవల్ల ఎట్టి అవాంఛనీయ సంఘటనలు జరుగలేదు.

సుమారు 150 మంది వోమ్‌గార్డులు పౌర రక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఉదయం అరెస్టు చేయబడ్డ నాయకులను సబ్ డివిజనల్ మేజిస్ట్రేటు వద్ద హాజరు పరచి రిమాండు చేశారు.

ఉభయ శాసన సభల అత్యవసర సమావేశం

ఏర్పాటు చేయాలని నలుగురు ఎం. ఎల్. సి. ల విజ్ఞప్తి

హైదరాబాద్, నవంబరు 3 — రాష్ట్రంలో ఏర్పడిన ఉద్రిక్త పరిస్థితిని గురించి చర్చించడానికి ఉభయ శాసనసభల అత్యవసర సమావేశాన్ని ఏర్పాటుచేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని కోరుతూ నలుగురు శాసనమండలి సభ్యులు ఒక సంయుక్త ప్రకటనచేశారు. ఈ సమావేశాన్ని రహస్య సమావేశంగా ఏర్పాటు చేయాలన్నారు.

గత రెండు మూడు రోజులలో జరిగిన పోలీసు కాల్పులను గురించి న్యాయవిచారణ జరిపించి, బాధ్యులయిన అధికారులను శిక్షించాలనికూడా వారు కోరారు. ఉక్కుఫ్యాక్టరీ నిర్మాణం విషయమై కేంద్రంపై ఒత్తిడి తేవాలనికూడా వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

శ్రీయుతులు పి.హెచ్. లక్ష్మయ్య, ఎన్. రామకృష్ణయ్య, పి. శ్రీరామమూర్తి, వి. విజయరామరాజుగారలు ఈ ప్రకటనపై సంతకాలు చేశారు. వీరందరూ కమ్యూనిస్టుపార్టీ బలపరచడంచేత నెగ్గినవారే.

ప్రధానికి మధ్యప్రదేశ్ పార్లమెంటు సభ్యుల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, నవంబర్ 3 — ఉక్కు ఫ్యాక్టరీల స్థాపన విషయంలో ఎట్టి ఒత్తిడులకు లొంగరాదని మధ్యప్రదేశ్‌కు చెందిన పార్లమెంటుసభ్యులు ప్రధాని ఇందిరాగాంధికి విజ్ఞప్తి చేశారు.

వారు ప్రధాని కొకలేఖ వ్రాస్తూ ఈ విషయమై ప్రభుత్వం గైకొనే నిర్ణయం దేశశ్రేయస్సుకు అనుగుణంగా వుండాలన్నారు.

విశాఖపట్నంలో ఉక్కు ఫ్యాక్టరీ స్థాపనకై జరుగుతున్న ఆందోళనను వారు ఇందిరా అవసరమైతే ప్రభుత్వం తీవ్ర చర్యలు గైకొనగలదని కాంతికి భంగం కలిగించేవారిని గట్టిగా హెచ్చరించాలన్నారు.

విశాఖపట్నంలో ఉక్కు కర్మాగారం స్థాపించాలన్న కోర్కెను పరిశీలించరాదన్నది తమ అభిమతంకాదని, కేంద్రమంత్రివర్గ ఉపసంఘం ఈ అంశాన్ని చర్చిస్తున్న దని, ఇందుకు సంబంధించిన వివిధ ప్రతిపాదనలు అది పరిశీలించగలదనడంలో తమకు సందేహంలేదని వారు ఈ లేఖలో పేర్కొన్నారు.

సెప్టెంబర్‌లో జరిగిన అల్లర్ల కారణంగా గ్వాలియర్‌లో మూసివేసిన తొమ్మిది కాలేజీలను తిరిగి వెంటనే పనిచేయడం ప్రారంభించాలని మధ్యప్రదేశ్ విద్యామంత్రి ప్రభుత్వానికి విజ్ఞప్తిచేసింది.

బంద్ సందర్భంలో అల్లర్లు :

ఆముదాలవలసలో వరంగల్లులో కాల్పులు

హైదరాబాద్, కర్నూలు, కరీంనగర్ పట్టణాలలో బాష్పవాయు ప్రయోగం

హైదరాబాద్, నవంబర్ 2—

హైదరాబాద్, కర్నూలు, కరీంనగర్ పట్టణాలలో "బంద్" సందర్భంలో పోలీసులు బాష్పవాయువు ప్రయోగించారు.

వరంగల్లు, ఆముదాలవలస పట్టణాలలో నిషేధపుటుత్తర్వులను ఉల్లంఘించినవారి పై పోలీసులు కాల్పులు జరిపారు.

చార్మినార్ సమీపంలో ఊరేగింపుగా వెడుతున్న ప్రదర్శకులు పోలీసులపై రాళ్ళు రువ్వినందువలన పరిస్థితి విషమించినదని పోలీసు కమిషనర్ శ్రీ పి. టి. యు. పి. ప్రధాన కార్యదర్శి శ్రీ సత్యనారాయణ రెడ్డి అతివాద కమ్యూనిస్టు నాయకుడు శ్రీ ఎన్. వి. రామస్వామి, శ్రీ వి. రామకృష్ణ, శ్రీ నిజాముద్దీన్ లను ఈ సందర్భంగా పోలీసులు కస్టడీలోనికి తీసుకున్నారు.

నగరంలో శాంతి భద్రతలను పరిరక్షించే నిమిత్తం, ప్రదేశ్ కిసాన్ సభ ప్రధాన కార్యదర్శి శ్రీ వై.వి. కృష్ణారావు, సిపి కమ్యూనిస్టు నాయకుడు శ్రీ మొహిద్ సేన్, ఎ. పి. టి. యు. పి. ప్రధాన కార్యదర్శి శ్రీ సత్యనారాయణ రెడ్డి అతివాద కమ్యూనిస్టు నాయకుడు శ్రీ ఎన్. వి. రామస్వామి, శ్రీ వి. రామకృష్ణ కస్టడీలోనికి తీసుకున్నారు.

నేటి సాయంత్రం సెక్రటేరియట్ వైపుకు సాగిపోతున్న మరొక ఊరేగింపును కూడా రవీంద్ర భారతి వద్ద ఆపివేయడం జరిగింది.

ఈ ఊరేగింపులు మితవాద కమ్యూనిస్టు నాయకుడు శ్రీ ముక్తుం మొహియుద్దీన్ నిరాహారదీక్ష సాగిస్తున్న సెక్రటేరియట్ వైపుకు సాగిపోతున్నాయి.

శ్రీ అమ్లోక్రామ్‌ను కూడా సెక్రటేరియట్ సమీపంలో పోలీసులు కస్టడీలోనికి తీసుకున్నారు.

రాష్ట్ర కమ్యూనిస్టు నాయకుడు శ్రీ రాజ్ బహదూర్‌గౌడ్, పి. పి. టి. యు. పి. కి చెందిన శ్రీ ఎమ్. శ్రీనరసింహారెడ్డి ప్రభృతులను కూడా కస్టడీలోనికి తీసుకున్నారు.

చార్మినార్ వద్ద అన్ని వైపుల నుంచి సుమారు అయిదువేల మంది చుట్టుముట్టడంతో పోలీసులు బాష్పవాయువును ప్రయోగించారు.

పోలీసు అత్యాచారాలను ఖండిస్తూ చార్మినార్ సమీపంలో ప్రదర్శకులను పుడ్చేసి ఒక "బంద్" నాయకుడు ప్రసంగిస్తుండగా ఈ కల్లోలం ప్రారంభమైనది.

మదీనా హోటలుకు వెళ్ళే మెయిన్ రోడ్డుకు కొద్దిగజాల దూరంలో వున్న కృష్ణా టాకీసు రోడ్డులను ప్రదర్శకులలో చెలరేగిన కూలదోయడం ప్రారంభించారు. కొంతసేపటికి అసిస్టెంట్ కమిషనర్ శ్రీ నరసింహమూర్తి ఆ ప్రాంతానికి వెళ్ళి ప్రదర్శకులను నిరోధించబోగా, ప్రదర్శకులు అయనపై రాళ్ళ వర్షం కురిపించారు. ఇదే విధంగా చార్మినార్ చుట్టూ సమావేశమైన ప్రదర్శకులు కూడా పోలీసులపై రాళ్ళు రువ్వడం ప్రారంభించారు.

అప్పుడు ప్రదర్శకులను చెదరగొట్టే పోలీసులను రక్షించే నిమిత్తం బాష్పవాయువును ప్రయోగించవలసిందిగా పోలీసు డిప్యూటీ కమిషనర్ శ్రీ వెంకట రమణారెడ్డి ఉత్తర్వులు జారీచేశారు.

ఈ సందర్భంగా పోలీసులకు, ప్రదర్శకుల మధ్య ముప్పావుగంట్ల యుద్ధం అరగంటసేపు కొనసాగింది.

ఎట్టకేలకు పోలీసులు ప్రదర్శకులను చెదరగొట్టారు.

రోడ్డు మొత్తం మదీనా బిల్డింగ్స్ వరకు ప్రదర్శకులు వినిపించిన రాళ్ళతో నిండిపుండడం అంధ్రజ్యోతి ప్రతినిధి స్వయంగా చూశారు.

అయితే ఈ సంఘటన అస్తులకు ఎట్టి నష్టం వాటిల్లినట్టు తెలియవచ్చింది.

సెక్రటేరియట్ వద్దకు ఊరేగింపు జరిపే నిమిత్తం ప్రదర్శకులు చార్మినార్ వద్ద గుమికూడారు. ముషీరాబాదు పారిశ్రామిక ప్రాంతంలో నేటి ఉదయం జరిపిన కీలలోనే శాంతియుతంగా ఊరేగింపు జరుపుకోవాలన్న ఉద్దేశ్యంతో పోలీసులు ఊరేగింపుకు అనుమతించారు.

ప్రదర్శకులు రెచ్చిపోయి రాళ్ళురువ్వడం ప్రారంభించిన వెంటనే ఊరేగింపుకు మొదట ఇచ్చిన అనుమతిని పోలీసు కమిషనర్ శ్రీ ప్రహ్లాద్‌సింగ్ రద్దు చేశారు.

నిషేధపుటుత్తర్వుల ఉల్లంఘన

హైదరాబాదులో సరదు, ఊరేగింపులు నిషేధిస్తూ పోలీసు కమిషనర్ ఉత్తర్వులు జారీచేసినప్పటికి పారిశ్రామిక వర్కర్లు నేడు ఉదయం ముషీరాబాదులో పని జరిపారు.

"బంద్"ను నిర్వహించిన వామపక్ష నాయకులు ఈ పనిలో ప్రసంగించారు.

నేటి మధ్యాహ్నం వరకు నగరంలో ఎట్టి అవాంఛనీయ సంఘటనలు జరుగలేదని పోలీసు కంట్రోలు రూమ్ అధికారులు తెలియచేశారు.

ఆముదాలవలస వరంగల్‌లలో పోలీసు కాల్పులు

హైదరాబాద్, నవంబరు 2— ఆముదాలవలస, వరంగల్లులలో పోలీసులు కాల్పులు జరిపినట్టు ఇక్కడ తెలియవచ్చింది.

కరీంనగర్‌లో పోలీసులు బాష్పవాయువు ప్రయోగించారు.

ఫిరంగిపురం స్టేషన్‌లో నష్టం

ఫిరంగిపురం, పెదవడ్లపూడి, దోర్నకల్, తదికలపూడి, గార్ల, నర్సీపట్నం, భట్టిప్రోలు స్టేషన్‌లకు నష్టం జరిగినది.

ఇందుపల్లి స్టేషన్‌పై దాడి

నేడు ఇందుపల్లి స్టేషన్‌పై ప్రదర్శకులు దాడిచేశారు. టెలిఫోన్ పరికరాలకు నష్టం కలుగచేశారు.

రికార్డులు, టిక్కెట్లు ప్రదర్శకులు తీసుకున్నారు.

నాయుడుపేట రైలుస్టేషన్‌పైదాడి

ప్రదర్శకులు నేడు నాయుడుపేట రైల్వే క్యాబిన్‌పై దాడిచేశారు. అక్కడకు పోలీసులు వచ్చి ప్రదర్శకులను చెదరగొట్టారు.

ఈ సందర్భంలో పోలీసులు అయిదుగురిని అరెస్టుచేశారు. పోలీసులు రైలు స్టేషన్ కావలికాస్తున్నారు.

నర్సరావుపేటలో

నర్సరావుపేట, నవంబర్ 2— నర్సరావుపేటలో ప్రదర్శకులు ఒక పార్సిల్ బోగీకి నిప్పు పెట్టారు.

కర్నూలులో బాష్పవాయువు ప్రయోగం

కర్నూలుపట్టణంలో ప్రదర్శకుల చెదరగొట్టడానికి పోలీసులు నేటి సాయంత్రం బాష్పవాయు ప్రయోగం చేశారు. తొమ్మిది మందిని పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు.

అనంతపురంలో బంద్ పాక్షికంగా సఫలమైనది. కరీంనగర్‌లో దుకాణాలను మూసివేశారు.

రాష్ట్రంలో పెక్కుచోట్ల రైల్వే ఆస్తులకు విశేషంగా నష్టం

హైదరాబాద్, నవంబర్ 3— సికింద్రాబాదు, విజయవాడ డివిజన్లలోని పెక్కు స్టేషన్లపై ప్రదర్శకులు దాడిచేసి అమితంగా రైల్వే ఆస్తికి నష్టం కలిగించినట్టు నిన్న సాయంత్రం ఇక్కడ సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులు ప్రకటించారు.

సంద్యాల స్టేషన్‌పై దాడి

సంద్యాల రైల్వే స్టేషన్‌పై ప్రదర్శకులు దాడిచేసి క్రూరెస్ వ్యాన్‌కు నిప్పుపెట్టారు. సిగ్నలింగ్ పరికరాలను, ఇంటర్‌లాకింగ్ సామగ్రిని, ఎలెక్ట్రిక్ యంత్రాలను, వెయింగ్ మెషీన్‌లనుధ్వంసం చేశారు. వివిధ ఆఫీసులపై దాడిచేసి కిటికీలు, తలుపులను, కిటికీలను విరగగొట్టారు.

సర్మనెంట్ వే ఇన్‌స్పెక్టర్ ఆఫీసులోకి జొరబడి ఇంజనీరింగ్‌పరికరాలను బయటకు విసరివేశారు.

పెదవడ్లపూడి క్యాబిన్ ధ్వంసం

పెదవడ్లపూడి స్టేషన్ దక్షిణ వైపు క్యాబిన్‌పై దాడిచేసి లోపలవున్న పరికరాలను ధ్వంసంచేశారు.

దోర్నకల్ స్టేషన్‌లోని లోకోషెడ్‌పై దాడి

దోర్నకల్ స్టేషన్‌కుచెందిన లోకోషెడ్‌పై ప్రదర్శకులు దాడిచేశారు. తదికలపూడి, గార్ల స్టేషన్‌లలో సిగ్నల్ వైరులను త్రెంచివేశారు.

దేవరపూడి స్టేషన్‌కు చెందిన క్యాబిన్ ఆధారాలు వగుకొట్టారు.

సికిందరాబాద్ డివిజన్‌లో రైళ్ళకు పోలీసుల రక్షణ

సికిందరాబాదు డివిజన్‌లో అనేక ప్రాంతాలలో జరుగుతున్న అల్లర్ల దృష్ట్యా రైళ్ళ రాకపోకలను బాలాపరకు క్రమబద్ధంచేశారు. సాయుధ పోలీసుల రక్షణ తప్పనిసరై రైళ్ళను మాత్రమే డివిజన్‌లో నడుపుతున్నారు.

మొన్న ఢిల్లీనుంచి బయలుదేరి ఢిల్లీ-చెన్నై జనతా ఎక్స్‌ప్రెస్‌ను నాగపూరువద్ద నిలిపివేయడం జరిగింది. దానిలో ప్రయాణికులను వయా మన్మాడ్, దోండ్, రాయచూర్ మీదుగా మళ్ళించబడిన వదరన్ ఎక్స్‌ప్రెస్‌లోనికి తరలించారు.

న్యూఢిల్లీనుంచి బయలుదేరుతున్న ఢిల్లీ-చెన్నై జనతా ఎక్స్‌ప్రెస్, గ్రాంట్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్‌లను వయా బల్హార్షా, కాజీపేట, సికిందరాబాదు, వాడి మీదుగా మళ్ళించడం జరుగుతున్నది.

విద్యావిషయాల పరిశీలక సంఘం సిఫారసుల అమలు

1967-68 లో తాత్కాలికంగా కొంతనిధి కేటాయింపు

న్యూఢిల్లీ, నవంబర్ 3— ఎడ్యుకేషన్ కమిషన్ సిఫారసులలో అమోదించబడిన వాటిని అమలుపరచడానికై కేంద్రంలోను, రాష్ట్రాలలోను కూడా 1967-68 వార్షిక ప్రణాళికలో తాత్కాలికంగా కొంత కేటాయింపు జరపాలని సంకల్పించినట్టు విద్యామంత్రి శ్రీ దాదాసాహెబ్ భోకరవలే తెలిపారు.

న్యూఢిల్లీలో డిసెంబర్ 20, 21 తేదీలలో కేంద్ర విద్యా విషయాల సంఘం సమావేశం జరిగిన తర్వాత కమిషన్ సిఫారసులను త్వరగా అమలు జరపడానికి ఈ చర్య తోడ్పడగలదని ఆయన అన్నారు.

కేంద్రప్రభుత్వం సమావేశంలో రాష్ట్రప్రభుత్వాలు, యూనివర్సిటీలు అభిప్రాయాలు పరిశీలించబడగలవని, అంతర్వాత ప్రభుత్వం నిర్ణయం గైకొనగలదని ఆయన అన్నారు.

ఆందోళన వైఖరులపై కేంద్రం పరిశీలన

లోకసభలో ఉపమంత్రి వివరణ

న్యూఢిల్లీ, నవంబరు 3— కొన్నిప్రాంతాల ఆందోళన పూర్వకమైన దృక్పథాన్ని అవలంబించడాన్ని గురించి కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నదని. రాష్ట్ర ప్రభుత్వాలతో సంప్రతింపులు జరుపుతున్నదని హోంశాఖ ఉపమంత్రి శ్రీ వి. వి. శుక్లా, నిన్న లోకసభలో చెప్పారు.

పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షలు

14 రాష్ట్రాలలోను సెంట్రల్ సర్వీసు పరీక్షలు నిర్వహించడానికి కేంద్ర పబ్లిక్‌సర్వీస్ కమిషన్ ఇంకా ఏర్పాటుకానిదీ వాస్తవమేనని శ్రీ శుక్లా చెప్పారు.

ఇండో-అమెరికన్ ఫౌండేషన్

లోకసభలో శ్రీ చాగ్లా వివరణ

న్యూఢిల్లీ, నవంబరు 3 — ఇండో-అమెరికన్ ఫౌండేషన్ జనవరి నెలలో అనంతరం ఏర్పడగలదని కొన్ని నెలలో వెలువడిన వార్త నిరాధారమైనదని కేంద్ర విద్యామంత్రి శ్రీ చాగ్లా నిన్న లోకసభలో తెలిపారు.

ఒక సభ్యుని ప్రశ్నకు జవాబు సమాధానమిస్తూ గతసారి పార్లమెంటు సమావేశం దగ్గర నుంచి ఈ విషయంపై అమెరికా, భారత ప్రభుత్వాల మధ్య ఎట్టి ఉత్తర ప్రత్యుత్తరాలు లేవన్నారు.

వయోజన విద్య

వయోజన విద్య కార్యక్రమాలకు ఉద్దేశ్యపూర్వకమైన ప్రణాళికలో 84 కోట్ల రూపాయలు కేటాయించాలని సంకల్పించినట్టు శ్రీ చాగ్లా తెలిపారు.

హిందూ వివాహాల చట్టాన్ని తక్షణం రద్దుచేయడానికి రాష్ట్రానికి సర్వాధికారాలున్నవని అవధిరావు నిల్లుకు నవంబర్ మూడవ తేదీన మద్రాసు అసెంబ్లీ తీర్మానించింది.

ప్రదేశ్ ఎలెక్షన్ కమిటీ సమావేశం నుంచి సయోధ్యవర్గం వాకౌట్

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, నవంబర్ 2—

ప్రదేశ్ కాంగ్రెసు ఎలెక్షన్ కమిటీ నేటి ఉదయం కొద్దిసేపు సమావేశమయినది. నలుగురు సభ్యులు వాకౌట్ చేశారు.

సమావేశం రేపు సాయంత్రం 4 గంటలకు వాయిదా పడింది.

వారం రోజులపాటు సమావేశాన్ని వాయిదా వేయవలసినదిగా తాము చేసిన అభ్యర్థనను అధ్యక్షులు శ్రీ పి. తిమ్మారెడ్డి నిరాకరించగా సయోధ్య వర్గానికి చెందిన శ్రీయుతులు ఎ. సి. సుబ్బారెడ్డి, పి. వి. జి. రాజు, మీర్ అహమ్మద్ ఖాన్, శ్రీమతి బి. రుక్మిణమ్మ సరసగా వాకౌట్ చేశారు.

ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ పి. తిమ్మారెడ్డి ఎలెక్షన్ కమిటీ సమావేశానికి అధ్యక్షత వహించారు. శ్రీ డి. ఆర్. దావన్, ఎ. ఐ. సి. సి. పరిశీలకుడుగా హాజరయ్యారు.

సమావేశం అనంతరం పి.సి.సి. కార్యదర్శి శ్రీ ఎస్. నిద్దారెడ్డి పత్రికలవారితో మాట్లాడుతూ, అవసరమైన సమాచారాన్ని యిచ్చామని, అదనపు సమాచారం అందజేయగలమని చెప్పామని. అయినప్పటికీ వాకౌట్ చేశారని అన్నారు. వాయిదా వేయాలని సయోధ్యవర్గంవారు కోరారని అన్నారు.

వాయిదావేయడానికి కమిటీ అంగీకరించలేదు. కదలిన నెల 20 వ తేదీన జరిగిన సమావేశంలో నేటి సమావేశం కార్యక్రమం నిర్ణయమైనదని, దానికితోడు కేంద్ర ఎలెక్షన్ కమిటీకి సిఫారసు చేయవలసిన గడువు మించినదని అన్నారు.

నేడు సమావేశంలో కాంగ్రెసు అభ్యర్థుల నిర్ణయం విషయంలో అనుసరించదగు సూత్రాలను గురించి స్థూలంగా రూపొందించడం జరిగినదని ఆయన అన్నారు.

ఏకగ్రీవాభిప్రాయ సాధనకు కృషిచేయవలసిన బాధ్యత వున్నదా అని ప్రశ్నించగా తన కెట్టి బాధ్యత లేదని అన్నారు. తాను పరిశీలకుని మాత్రమేనని ఆయన అన్నారు.

సయోధ్యవర్గం ప్రకటన

"తగిన సమాచారం అందజేయలేదని పి. సి. సి. ప్రెసిడెంట్ వైఖరి "సహాయకారిగా" లేదని సమావేశం వాయిదాకు సమ్మతించలేదని. అందుచేత సయోధ్యవర్గం వాకౌట్ చేయవలసిన పరిస్థితి ఏర్పడింది.

శ్రీయుతులు ఎ. సి. సుబ్బారెడ్డి, పి. వి. జి. రాజు, మీర్ అహమ్మద్ అలిఖాన్, శ్రీమతి బి. రుక్మిణమ్మ ఒక ప్రకటనలో పి. సి. సి. కార్యాలయం అభ్యర్థుల విషయంలో ఇచ్చిన సమాచారం ఎ. ఐ. సి. సి. పరిశీలకులకు అమగుణంగా లేదని వారు పేర్కొన్నారు.

జిల్లా కాంగ్రెసు కార్యవర్గాలలో వెల్లడయిన అభిప్రాయాలను సమగ్రంగా తెలియజేయలేదని, యిచ్చిన సమాచారం సరిపోయినదికా

అమెరికాకు చేనేత వస్త్రాల ఎగుమతి సౌకర్యాలు

విజయవాడలో సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, నవంబరు 3— కేంద్ర వర్తకమంత్రిత్వశాఖ ఆధ్వర్యాన నిర్వహించబడుతున్న చేనేతలబివృద్ధికమిటీ ఇరవలఇక్కడ పబ్లిక్ కలెక్టర్ కార్యాలయంలో చేనేత పరిశ్రమ నాయకులు మాట్లాడు పీర్ల వద్దనుంచి పాత్యాన్ని పేకరించింది.

అర్థికశాఖ మంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డి అధ్యక్షత వహించారు.

రాజమండ్రి కోఆపరేటివ్ స్పిన్నింగ్‌మిల్సు అధ్యక్షుడు శ్రీ దామెర్ల రమాకాంతరావు ఆంధ్ర చేనేత సహకార సంఘ అధ్యక్షులు శ్రీ రావూరి జగన్నాథరావు చేనేత కార్మికుల పస్థితిలో ఎదుర్కొంటున్న సాధకబాధకాలను వివరించారు.

విదేశాలలో ముఖ్యంగా అమెరికా, పట్టు జర్మనీ దేశాలకు చేతి గుర్తుల ఎగుమతి, అక్కడ గుడ్డ విడుదల ఏర్పాట్లుకు ప్రభుత్వం చేయుటవలన సౌకర్యాలను గురించి వక్తలు అందజేశారు.

"మద్రాసు ట్రేడింగ్" వస్త్రాల ఎగుమతికి ప్రభుత్వం అర్థికసహాయం చెయ్యాలని అన్నారు. ప్రస్తుత కోఆపరేటివ్ సంస్థల ఆర్థిక సహాయం, తృప్తికరంగా చేనేత పరిశ్రమకు కలగటమేయలేక పోతోందని వాడు అన్నారు.

చేనేత, చేత పరిశ్రమల అభివృద్ధి కౌన్సిల్, కోఆపరేటివ్ పారిశ్రామికులకు అవసరమైనంతగా తృప్తికరంగా సహాయం చేయకపోతోందని అన్నారు. కొద్ది మంది ప్రైవేటు వ్యాపారులు మాత్రం ప్రస్తుత ఎగుమతి విధానంవల్ల లబ్ధిపొందుతున్నారని. చేనేత వస్త్ర పరిశ్రమను అభివృద్ధిపరచి, ఎగుమతులకు అవకాశాలనుకల్పించాలని వారుకోరారు.

విదేశాలలో చేనేత వస్త్ర ప్రదర్శనశాలల ఏర్పాటుచేసి నిపుణ రకాల చేనేత వస్త్రాలను ప్రదర్శించడానికి వీలు కల్పించాలని, విదేశాలకు ఎగుమతికి అవసరమైన వస్త్రాల విషయం పరిశీలనకు కనీస విషయాలపై పొదుగుకాలు కలుగ చేయాలని వారు కోరారు.

వస్త్ర ఉత్పత్తి దారులకు రంగులు, మెరుగైన పద్ధతులు అంధ్ర చేనేత పరిశ్రమ దార్లకు పరపకాలవడం లేదని వాటిని పరిశ్రమ దార్లకు అందేయాలని కోరారు.

చేనేత వస్త్రాలకు లభువరిశ్రమలకు ప్రత్యేక ఎగుమతి పన్ను ఏర్పాటు చేయాలని శ్రీ చెన్నారెడ్డి పీఠిపనిస్తూ ప్రభుత్వం ఈ విషయం ఆలోచిస్తోందని అన్నారు.

శ్రీయుతులు శ్రీనివాసులు చెట్టి, కె.రామకృష్ణ, జె. వెంకట సుబ్బయ్య కానప పండితి పద్మశ్రీ శ్రీ అక్కిం కోటయ్య, శ్రీ టి. శ్రీకాంతం ప్రభృతులు చర్చలలో పాల్గొన్నారు.

అంబర్ చరఖా శిక్షణ శిబిరాలు

దివిసీమలో ఏర్పాటుకు అధికార, అనధికారుల చర్చలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

బందరు, నవంబరు 3 —కృష్ణాజిల్లా దివి సీమలో ఆయిదు వందల్ల పాలలో ఆయిదు వేల అంబర్ చరఖాలను శ్రీలంక కార్యక్రమాన్ని అమలుపరచే నిమిత్తం గురించి ఆంధ్రప్రదేశ్ ఖాదీ గ్రామ పరిశ్రమల బోర్డు డిప్యూటీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు శ్రీ వి. రామకృష్ణయ్య ఆధ్వర్యంలో ఇటీవల చర్చలు జరిపారు.

జిల్లా పరిషత్తు ఉపాధ్యక్షులు శ్రీ మండలి వెంకటకృష్ణారావు, సమితి అధ్యక్షులు శ్రీ అన్నపరెడ్డి సత్యనారాయణ, గుడివాడ గ్రూపు ఏరియా అర్గనైజరు శ్రీ కె. రామారావు, అంబర్ చరఖా అర్గనైజరు శ్రీ ఎన్. రామారావు, శ్రీ రాదాకృష్ణయ్య, దివిసీమ సైద్ధాంతిక సాంఘిక సేవా సమితి కార్యదర్శి శ్రీ కోమరి సుబ్బారావు చర్చలలో పాల్గొన్నారు.

అవనిగడ్డ, పల్లపల్లి, నాగాయలంక, గోడూరు కేంద్రాలుగా ఏర్పాటు చేసిన కార్యక్రమాలను గ్రామాలకు విస్తరించడానికి పల్లపల్లి, పెదగొర్రేపల్లి అవనిగడ్డ, కోడూరు, నాగాయలంక, భావదేవరపల్లి నీకమూరు, కోడూరు, జక్కపురం,నరసంపేటపురంలో శిక్షణాలయాలను ఏర్పాటు చేయవలసినదిగా, వచ్చిన అభ్యర్థనలను పరిశీలించి ఆమోదించారు. దివి సీమ అంబర్ చరఖా కార్యక్రమాన్ని అమలుపరచడానికి అవనిగడ్డలో కేంద్ర కార్యాలయాన్ని ఏర్పాటు చేయవలసిన నిర్ణయించారు.

శిక్షణ కాలం మూడు నెలలు. దసాయి పది శిక్షణాలయాలలో 350 మందికి శిక్షణ ఇస్తారు. అయిదు సంవత్సరాలలో పూర్తయే ఈ కార్యక్రమానికి పీడుపుల్ల లక్షలు అవుతుంది. శిక్షణానంతరం శిక్షణ పొందిన వారికి అంబర్ చరఖాను ఉచితంగా ఇస్తారు. ఇక్కడ 30 లక్షల ఖరీదు గల వస్త్రాన్ని ఉత్పత్తి చేయవచ్చునని ఖాదీ బోర్డు అధికారులు అంచనావేశారు.

కోలవెన్నులో ఎడ్ల పందెములు

కోలవెన్ను, నవంబరు 3 — ఇక్కడి మొన్న జరిగిన ఎడ్లబండ్లు పందెములో విజయవాడ రవిస్టోరుకు చెందిన శ్రీ అడ్డు మిల్లి బలరామయ్యగారి ఎడ్లు అయిదు నిమిషాలకు 1180 అడుగుల దూరం పోయి ప్రథమబహుమతిని పొందాయి.

కళాశాల విద్యార్థుల విశ్రాంతి మందిరం

పాలకొల్లులో శ్రీ అయ్యంగారిచే ప్రారంభోత్సవం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నరసాపురం, నవంబరు 3 — యాభై వేల రూపాయల ధనవ్యయంతో నూతనంగా ఇక్కడ కళాశాల ఆవరణలో నిర్మించిన వాన్ రెసిడెన్షియల్ స్టూడెంట్ సెంటర్‌కు ఇటీవల ఆంధ్ర యూనివర్సిటీ వైస్-ఛాన్సలర్ డాక్టర్ కె. ఆర్. శ్రీనివాస అయ్యంగార్ ప్రారంభోత్సవం చేసినట్లు తరచు, ఉపాధ్యాయులను, విద్యార్థులను ఈ కేంద్రంలో సమావేశపరచి తమసమస్యలను చర్చించుకొనతగునని సూచించాడు అధ్యక్షుల వివిధ సమస్యలను కమిషన్ ముందు వుంచగలమని ఆయన హామీనిచ్చారు. పురపాలక సంఘం వారు నిర్మించిన స్వాగత వంతెనలో పేర్కొన్న "శ్రీల కళాశాల" గురించి తగు ప్రయత్నం చేయగలమని ఆయన వాగ్దానం చేశారు.

కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ టి. రామారావు స్వాగతం పలికారు. వక్తలు ఆర్. డి. ఓ. శ్రీ ఎ. ఆర్. జయప్రకాశ్ అధ్యక్షత వహించారు. పురపాలక సంఘం తరపున కౌన్సిలర్ శ్రీ వర్దినేని సూర్యనారాయణ, కాలేజి మేనేజిమెంటు, అధ్యాపకులు, విద్యార్థుల తరపున శ్రీ ఎస్. సి. ఎస్. రంగాచారి స్వాగత వక్తలను సమర్పించారు. కాలేజి సిబ్బంది బహూకరించిన కార్యదర్శి శ్రీ నక్కా రామలింగేశ్వరరావుకి చిత్రపటాన్ని వైస్ ఛాన్సలర్ ఆవిష్కరించారు. శ్రీ జి. శ్రీరామమూర్తి శ్రీ రెడ్డెప్పధనేజీ వేదికను ఏర్పరిచారు.

సి. ఎ. డి. కార్పొరేషన్ తరపున మేనేజింగు డైరెక్టరు శ్రీ పి.హెచ్. రెడ్డెప్ప ధనేజీ కాలేజీ హాస్టల్ నిర్మాణార్థం నిధికంగా పది వేల రూపాయల చెక్కును వైస్ ఛాన్సలర్ ద్వారా అందజేశారు. శ్రీ పి. కృష్ణారావు వందేళాలను చదివారు. తొలుత శ్రీ శ్రీనివాస అయ్యంగార్ కాలేజి ఎన్. సి. సి విద్యార్థుల గౌరవవందనం స్వీకరించారు. శ్రీ పి.పి. అప్పారావు వందన సమర్పణతో సభ జయప్రదంగా ముగిసినది.

చీరాలలో పాతదొంగ పట్టివేత

రేడియో, కెమెరాల స్వాధీనం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

చీరాల, నవంబరు 3 — గుంటూరు జిల్లా నిడుబ్రోలుకు చెందిన గోగినేని నాగేశ్వరరావు తండ్రి రామయ్య అనే వ్యక్తిని ఇటీవల ఒక ట్రాన్సిస్టరు రేడియో మరియు అమ్మడానికి ప్రయత్నం చేస్తున్న సందర్భంగా అదే సమయంలో అటు వెడుతున్న చీరాల వర్కిల్ పోలీస్ ఇన్‌స్పెక్టరు శ్రీ కె. అచ్యుతరామయ్య అనుమానించి అతనిని పట్టుకొన్నారు. పలితంగా అనేక ప్రాంతాలలో దొంగిలించిన రేడియోలు, ట్రాన్సిస్టర్లు, కెమెరాలను స్వాధీనం చేసుకొన్నారు.

ఈ ముద్దాయి ఇప్పటికి ఏడు పాత్రుల శిక్షలు అనుభవించినట్లు, చివరి కేసులో శిక్ష అనుభవించి ఇటీవలనే బయటకు వచ్చినట్లు తెలుస్తున్నది. ఇతని ద్వారా ఇంకా అనేక వస్తువులు బయటపడగలవని పోలీసు అధికారులు ఆశిస్తున్నారు.

దొంగలకు శిక్షలు

ఇక్కడకు సమీపాన వున్న పేటపాలెంలో శ్రీ అళ్ళ వరసింహారావు ఇంటిలో గత ఫిబ్రవరి నెలలో బంగారు వగలను దొంగిలించిన కంబా బక్కయ్య (చీరాల) అనే దొంగను చీరాల వర్కిల్ పోలీస్ ఇన్‌స్పెక్టరు శ్రీ కె. అచ్యుతరామయ్య వస్తువులతో సహా ఇటీవల పట్టుకుని చీరాల జె. ఎస్. సి. ఎం. కోర్టులో కేసు పెట్టారు. మేజిస్ట్రేటు నిందారింపు ముద్దాయికి మూడు నెలల శిక్ష విధించారు. వగలను శ్రీ నరసింహారావుకు అందజేశారు.

చీరాల వర్కిల్‌కు చెందిన ఇంకొల్లులో శ్రీ పి. వి. కృష్ణయ్య ఇంట బంగారు వగలను దొంగిలించిన అదే గ్రామానికి చెందిన తిరుమలశెట్టి నాగేశ్వరరావును సొత్తుతోసహా చీరాల వర్కిల్ ఇన్‌స్పెక్టరు జె. ఎస్.సి.ఎం. కోర్టులో కేసు పెట్టగా, మేజిస్ట్రేటు విచారించి ముద్దాయికి శిక్షవిధించారు. మొదటి అపరాధంకింద పరిగణించి వదిలిపెట్టినట్లు తెలుస్తున్నది. వగలను అసామికి తిరిగి స్వాధీనం చేశారు.

హైదరాబాద్ కాఫీ వర్తకుల సంఘం కొత్త కార్యవర్గం

హైదరాబాద్, నవంబరు 3—కాఫీ వర్తకుల సంఘం సర్వసభ్య సమావేశం మొన్న ఇక్కడ శ్రీ హరి పురుషోత్తమరావు అధ్యక్షతన జరిగినది. వ్యవస్థుమైన కాఫీని అమ్మవలసిందిగా శ్రీ హరి పురుషోత్తమరావు విజ్ఞప్తి చేశారు.

సంఘం కార్యదర్శి శ్రీ కె. కృష్ణపాయి, శ్రీ శివరామన్ ప్రభృతులు ప్రసంగించారు. శ్రీ కృష్ణమూర్తి వందనసమర్పణ చేశారు.

సంఘానికి ఈ కింది వారితో కొత్త కార్యవర్గాన్ని కూడా ఎన్నుకున్నారు. శ్రీయుతులు హరి పురుషోత్తమరావు, కె. కృష్ణపాయి, టి. కృష్ణమూర్తి, కె కె. శివరామన్, సత్యనారాయణసింగ్ (వరంగల్లు), డి. కృష్ణమూర్తి, ఎ.ఆర్ సారాయణ, వి. నారాయణ రెడ్డి సి.ఎన్. పాయ్, కె ఎస్. గుండురావు, జి. వి. అప్పారావు.



రైళ్ళ రాకపోకలు లేకపోవడంగా నిర్మానుష్యమైన విజయవాడ రైల్వేస్టేషన్

బందరులో ఎంతమాత్రం కొనసాగని "బంద్"

మరికొన్ని చోట్ల కూడా పూర్తి వైఫల్యం

బందరు, నవంబర్ 3—బందరులో "బంద్" పూర్తిగా విఫలమైంది.

"బంద్" సందర్భంగా విప్లవ ఇక్కడ బంగారు కొట్లు, బట్టల కొట్లు, కిరాణాకొట్లు మూసివేశారు. పోలీసు చర్యలకు జరగనగా కమ్యూనిస్టు పార్టీకి చెందిన శ్రీయుతులు గుండాబత్తుల ఆంజనేయులు, మోదుమూడి శ్రీహరిరావు విరాహార దీక్ష సాగిస్తున్నారు.

పట్టణంలో గట్టి పోలీసు బందోబస్తు చేశారు. తెరవివున్న షాపులకు రక్షణ ఏర్పాట్లు చేశారు. ప్రజా సమూహాలను చెదరగొట్టడానికి కొన్నిచోట్ల పోలీసులు లాఠీఛార్జి చేశారు.

విద్యార్థులు మొన్న సమ్మెను విజయవంతం చేసిన విన్న క్లాసులకు హాజరుకాలేదు. కార్యాలయాలన్నీ యథాతథంగా పనిచేశాయి. ఆంధ్రా సైంటిఫిక్ కంపెనీలో కొందరు పనిలోకి వెళ్ళారు.

బంద్ సందర్భంలో బందరులో శ్రీయుతులు ఇల్లూరి వెంకటనారాయణ, మందేపల్లి సుబ్బారావు, వజ్రాల రామయ్య, వయ్యాడ అబ్బయ్య, తిరుమలశెట్టి భద్రాచలంగారలను అరెస్టుకాకుండా మూయించడానికి వర్తకులపై వత్తిడి చేస్తున్నారనే ఆరోపణపై పోలీసులు నిన్న కస్టడీలోకి తీసుకొన్నారు.

అవనిగడ్డ, గుడివాడ తదితర చుట్టుప్రక్కల ప్రాంతాలలోకూడా "బంద్" విజయమైనట్లు ఇక్కడకు చేరిన వార్తలవల్ల తెలుస్తున్నది. డిప్యూటీ కలెక్టర్ శ్రీ వత్సకాజ, డిప్యూటీ పోలీసు సూపరింటెండెంట్ శ్రీవరదరాజులు, పోలీసు ఇన్‌స్పెక్టర్ శ్రీ ఆర్. నాగయ్య గట్టి బందోబస్తు ఏర్పాటుచేశారు.

నరసాపురంలో

బట్టల దుకాణాలు, మరికొన్ని షాపులు మినహా నరసాపురంలో ఇతర వ్యాపార సంస్థలు, కార్యాలయాలు మామూలుగానే పనిచేశాయి ముందు జాగ్రత్తగా గట్టి బందోబస్తు చేయబడింది.

తెనాలిలో

కమ్యూనిస్టుల ఆధ్వర్యాన జరిగిన "బంద్" సందర్భంగా అయిదుగురు స్థానిక నాయకులను అరెస్టుచేశారు. 250 మంది వరకు ఇతర ప్రదర్శనలను కస్టడీలోకి తీసుకొన్నారు. తాలూకా మేజిస్ట్రేట్ 144వ సెక్షన్ ప్రకటించారు.

పోలీసు బందోబస్తుతోపాటు హోంగార్డులూడా కాంతిదర్శన రక్షణ కృషిలో తోడ్పడ్డారు.

ఉక్కుఫ్యాక్టరీకోసం సమ్మె చేస్తున్న విద్యార్థులు తమకు బంద్‌తో ఎట్టి సంబంధం లేదని, తాము హర్తాల్‌లో పాల్గొనడంలేదని లౌడ్‌స్పీకర్లలో చెప్పారు

హోటళ్ళు, దుకాణాలు తదితర వ్యాపార సంస్థలన్నీ మామూలుగానే తెరచి వున్నాయి. అయితే విజయవాడ బట్టల దుకాణాలు, బంగారుకొట్లు తెరవలేదు. ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకులు మామూలుగానే పనిచేశాయి. టెలిఫోన్ ఎక్స్చేంజి పునరుద్ధరింపబడింది.

రిక్షాలు, బస్సులు యథావిధిగా తిరుగుతున్నాయి.

నడుగుడు జనవరుల కార్యకర్తలు ముగ్గురు వ్యక్తిత్రపార్టీవారు, 18 మంది విద్యార్థులు ఒకరాటి నిరవధిక దీక్ష నిర్వహించారు. వి. ఎస్. ఆర్. కాలేజికి చెందిన ఎం. విద్యాసాగర్ ఆర్. డి. ఓ. ఆఫీసు ఆవరణలో ఏడు రోజులదీక్ష ప్రారంభించారు.

పామర్రులో బంద్ వైఫల్యం

పామర్రు, నవంబరు 3 — కృష్ణాజిల్లా పామర్రులో నిన్న రాత్రి వ్యాపితంగా జరుగుతున్న బంద్ విఫలమైంది. రెండు రోజులుగా ఉన్నత పాఠశాల విద్యార్థులు సాగిస్తున్న సమ్మెను, నిరాహార దీక్షను నేడు బంద్ సందర్భంలో నిరమించారు. కొంత మంది విద్యార్థులు, కిరాణా వర్తకుల్ని ముందుగానే ఈ రోజు కూడా అమ్మకరాదని పట్ట సామరస్యంగా హెచ్చరించారు. పోలీసు చర్యలకు నిరసనగా కమ్యూనిస్టు పార్టీకి చెందిన శ్రీయుతులు గుండాబత్తుల ఆంజనేయులు, మోదుమూడి శ్రీహరిరావు నిరాహార దీక్ష సాగిస్తున్నారు.

పట్టణంలో గట్టి పోలీసు బందోబస్తు చేశారు. తెరవివున్న షాపులకు రక్షణ ఏర్పాట్లు చేశారు. ప్రజా సమూహాలను చెదరగొట్టడానికి కొన్నిచోట్ల పోలీసులు లాఠీఛార్జి చేశారు.

విద్యార్థులు మొన్న సమ్మెను విజయవంతం చేసిన విన్న క్లాసులకు హాజరుకాలేదు. కార్యాలయాలన్నీ యథాతథంగా పనిచేశాయి. ఆంధ్రా సైంటిఫిక్ కంపెనీలో కొందరు పనిలోకి వెళ్ళారు.

బంద్ సందర్భంలో బందరులో శ్రీయుతులు ఇల్లూరి వెంకటనారాయణ, మందేపల్లి సుబ్బారావు, వజ్రాల రామయ్య, వయ్యాడ అబ్బయ్య, తిరుమలశెట్టి భద్రాచలంగారలను దుకాణాలు మూయించడానికి వర్తకులపై వత్తిడి చేస్తున్నారనే ఆరోపణపై పోలీసులు నిన్న కస్టడీలోకి తీసుకొన్నారు.

అవనిగడ్డ, గుడివాడ తదితర చుట్టుప్రక్కల ప్రాంతాలలోకూడా "బంద్" విజయమైనట్లు ఇక్కడకు చేరిన వార్తలవల్ల తెలుస్తున్నది. డిప్యూటీ కలెక్టర్ శ్రీ వత్సకాజ, డిప్యూటీ పోలీసు సూపరింటెండెంట్ శ్రీవరదరాజులు, పోలీసు ఇన్‌స్పెక్టర్ శ్రీ ఆర్. నాగయ్య గట్టి బందోబస్తు ఏర్పాటుచేశారు.

నిడదవోలులో బంద్ వైఫల్యం

పోలీసులచే ముందు జాగ్రత్త

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

విజయపురి,నవంబరు 3— నిన్న నాగార్జునసాగర్‌లో "ఆంధ్రప్రదేశ్ బంద్" విఫలమైనది. ఇక్కడి పోలీసులు ముందు జాగ్రత్తగా తీసుకొని అర్ధరాత్రి సుంచే శ్రీ మోటూరు నరసింహమూర్తితోసహా 15 మంది నాయకులను స్టేషన్‌లో నిర్బంధించారు. ఉదయం ఆరు గంటల నుంచి 144వ సెక్షన్‌ను అమలు జరిపారు.

ఇక్కడ నుంచి ఉదయం వెళ్ళవలసిన ఆర్.టి.సి బస్సులన్నీ సకాలంలో పోలీసుల దగ్గరవుండి ఎంపాడు,దుకాణాలు, హోటల్స్ సినిమాహాళ్ళు, సిటీ థియేటర్లు, పూర్తిగా పనిచేశాయి.

దామాకు సంబంధించిన కొంత భాగం పనికూడా జరిగినది.

ఉదయం కొంత అల్లరి ప్రయత్నం జరిగినా పోలీసువారు వెంటనే దానిని అదుపులో తెచ్చారు.

మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్, హోంమంత్రి శ్రీ డి.ఎస్. దేశాయ్ సర్వజనీనమైన శాంతిభద్రతల వుల్లో వృద్ధికి పౌరులందరు సామరస్యంతో కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

సీలేరు విద్యుచ్ఛక్తిశాఖ కార్యాలయాల ధ్వంసం

బుధవారం పోలీసులు జరిపిన కాల్పులలో ముగ్గురు ప్రదర్శకులకు గాయాలు

హైదరాబాద్, నవంబర్ 3— శ్రీకాకుళం జిల్లా సీలేరులో ప్రదర్శకుల సమూహాన్ని చెదరగొట్టడానికి నిన్న పోలీసులు జరిపిన కాల్పులలో ముగ్గురు వ్యక్తులు గాయపడ్డారు.

సీలేరులోని విద్యుచ్ఛక్తి శాఖ కార్యాలయాలను, సిబ్బంది గృహాలను ఈ ప్రదర్శకులు ధ్వంసం చేసినట్లు ఇక్కడకు చేరిన పోలీసుల వార్తల ద్వారా తెలుస్తున్నది.

రాజధానితో విశాఖ, శ్రీకాకుళం జిల్లాలకు వార్తా సంబంధాలు రద్దు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 3 — విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాలలో ఆంధ్రప్రదేశ్ రాజధాని హైదరాబాదు నగరానికి వార్తా సంబంధాలు పూర్తిగా తెగత్రెంపు అయ్యాయి.

విశాఖపట్నంలో సాగుతున్న అల్లర్ల దృష్ట్యా రైల్వే రాకపోకలు, విమాన సర్వీసులు నిలిచిపోయాయి. టెలిఫోన్, టెలిగ్రాఫ్ సంబంధాలు రద్దు అయ్యాయి.

వైర్‌లెస్‌ద్వారా మాత్రమే ఆ రెండు జిల్లాలకు వార్తలను పంపడం సాధ్యమౌతున్నది.

కలకత్తా ద్వారా శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాలలో వార్తా సంబంధాలను ఏర్పరచడానికి చేసిన ప్రయత్నాలు విఫలమైనట్లు తంతి, తపాలాశాఖ చెందిన అధికార ప్రతినిధి ఒకరు పి. టి. ఐ. విలేకరికి తెలియచేశారు.

హైదరాబాద్-విజయవాడల మధ్య కూడా టెలిగ్రాఫ్, టెలిఫోన్ వార్తా సౌకర్యాలు పాక్షికంగా రద్దు అయ్యాయి.

కాజీపేట సమీపంలో విద్యార్థులపై పోలీసుల కాల్పులు

ఆరుగురికి గాయాలు: ఇద్దరి పరిస్థితి ప్రమాదకరంగా వున్నదట

వరంగల్లు, నవంబర్ 3—కాజీపేట సమీపంలో పోలీసులపై రాళ్ళు వర్షం కురిపిస్తున్న విద్యార్థుల సమూహాన్ని చెదరగొట్టడానికి నిన్న సాయంత్రం పోలీసులు కాల్పులు జరపగా ఆరుగురు వ్యక్తులకు గాయాలు తగిలాయి.

పోలీసు సూపరింటెండెంట్‌తో సహా ఆరుగురు పోలీసులకు విద్యార్థులు రాళ్ళు విసరడంవల్ల గాయాలు తగిలాయి.

పోలీసులు జరిపిన కాల్పులలో గాయపడిన ఆరుగురు విద్యార్థులలో అయిదుగురిని వరంగల్లు ఎం.జి.ఎం, ఆసుపత్రిలో చికిత్సలని విజ్ఞప్తిచేశారు. కాజీపేట్లో పరిస్థితి ఉద్రిక్తంగానే వున్నట్లు, సీలేరులో శాంతియుతంగా వున్నట్లు కలెక్టర్ "ఆంధ్రజ్యోతి" విలేకరితో చెప్పారు.

మంగళవారం సాయంత్రం దీపావళి మందుసామగ్రి దుకాణానికి నిప్పంటుకొని పూర్తిగా తగులబడింది. షాపు యజమాని శ్రీ గ్రంధి మురళి 50 వేల రూపాయల పెట్టుబడితో దానిని నెలకొల్పారట. అగ్నిమాపకదళాలు దానిని అదుపులోనికి తెచ్చాయి.

బందరు

బందరు ఆంధ్రజాతీయ కళాశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు శ్రీ అమృతరావు దీక్షవద్ద సామరస్యతతో తమ దీక్షను కొనసాగిస్తున్నారు.

నరసాపురం

ఉక్కు కర్మాగారం ఏర్పాటుకై ఆందోళన సాగిస్తున్న సమ్మెకు కార్యాచరణపథకానికి చెందిన రెండవరోజు నిన్న తమ దీక్షను కొనసాగించారు, మొత్తం కళాశాల, హైస్కూల్ విద్యార్థులు 41 మంది ఏకసత దీక్ష పూనారు.

పాలకొల్లులో హర్తాళ్

పాలకొల్లులో నిన్న శ్రీ అమృతరావు దీక్ష వద్ద సామరస్యతతో పూర్తి హర్తాళ్ జరిపారు. అన్ని దుకాణాలు, పాఠశాలలు, ఇతర వ్యాపార సంస్థలు మూసివేశారు. విద్యార్థులు ఊరేగింపు జరిపారు.

హైస్కూల్స్‌వద్ద కొందరు విద్యార్థులు, పోలీసు సేవల్‌వద్ద మరికొందరు పౌరులు నిరవధిక దీక్ష వహించారు.

నూజివీడులో విద్యార్థుల దీక్ష

నూజివీడు ధర్మ అప్పారావు కాలేజి విద్యార్థులు రోజుకు నీడుగురు చొప్పున ఏకసత దీక్ష పూనాలని నిర్ణయించారు. మంగళవారంనాడు పట్టణంలో హర్తాళ్ జరిగింది. హైస్కూల్, కాలేజి విద్యార్థులు సమ్మెను కొనసాగించారు. నిరాహార దీక్షలో విద్యార్థినులు కూడా వున్నారు.

కర్నూలులో విద్యార్థుల ఆందోళన కొనసాగింపు

కర్నూలు, నవంబర్ 3—స్థానిక మెడికల్ కాలేజి విద్యార్థులు ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణంపై ప్రకటన జరిగే వరకు నిరవధిక దీక్ష కొనసాగించాలని నిర్ణయించారని తమ ఆందోళన సంకల్పంలో ప్రైవేటు ఆస్పత్రులకు సమ్మెకు కలిగిందబోమని మెడికల్ కాలేజి హాస్టల్ యూనియన్ కార్యదర్శి చెప్పారు.

ఎన్. సుజాత, మరి అయిదుగురు మెడికల్ కాలేజి విద్యార్థినులు కూడా నిరవధిక దీక్షను ప్రారంభించారు.

నిన్నటి ఉదయం నుంచి ఆర్.టి.సి. బస్సులను రద్దుచేశారు. విద్యార్థులు బంద్ కార్యక్రమంలో పాల్గొనలేదు.

నిడదవోలులో హర్తాళ్

నిడదవోలు, నవంబరు 3— ప్రముఖ వాణిజ్య కేంద్రమైన కాడేపల్లిగూడెంలో పట్టణ జీవితం స్తంభించి పోయింది. ఇతర ప్రాంతాలతో సంబంధాలు తెగిపోయాయి. బస్సులు తిరగకపోవడం కూడా నిలిచిపోయాయి. అదివారంనుంచి పట్టణంలో జనసంచారం లేదు.

శాస్త్రీయ పరిజ్ఞాన హైస్కూల్ విద్యార్థులు మొన్న రెండవరోజు సమ్మె కొనసాగించారు. నీడుగురు విద్యార్థులు నిరవధిక దీక్ష పూనారు. రోడ్డు, రైలు మొదలగు రహదారులపై అడ్డంకులు కల్పించారు రైల్వే అస్తులకు నష్టం అత్యల్పమే జరిగిందంటున్నారు. మునిసిపల్ వీధి దీపాలు మొత్తం వగలగొట్టబడ్డాయి.

మొన్న పట్టణంలో పోస్టు,టెలిగ్రాఫ్,టెలిఫోన్ ఎక్స్చేంజి కార్యాలయాలు,బ్యాంకులు, సినిమాలు మూసివేశారు.

జిల్లా కలెక్టర్, పోలీసు అధికారి జిల్లాలో పర్యటిస్తూ, విద్యార్థులు శాంతియుతంగావుండాలని విజ్ఞప్తిచేశారు. కాడేపల్లిగూడెంలో పరిస్థితి ఉద్రిక్తంగానే వున్నట్లు, సీలేరులో శాంతియుతంగా వున్నట్లు కలెక్టర్ "ఆంధ్రజ్యోతి" విలేకరితో చెప్పారు.

మంగళవారం సాయంత్రం దీపావళి మందుసామగ్రి దుకాణానికి నిప్పంటుకొని పూర్తిగా తగులబడింది. షాపు యజమాని శ్రీ గ్రంధి మురళి 50 వేల రూపాయల పెట్టుబడితో దానిని నెలకొల్పారట. అగ్నిమాపకదళాలు దానిని అదుపులోనికి తెచ్చాయి.

బందరు

బందరు ఆంధ్రజాతీయ కళాశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు శ్రీ అమృతరావు దీక్షవద్ద సామరస్యతతో తమ దీక్షను కొనసాగిస్తున్నారు.

నరసాపురం

ఉక్కు కర్మాగారం ఏర్పాటుకై ఆందోళన సాగిస్తున్న సమ్మెకు కార్యాచరణపథకానికి చెందిన రెండవరోజు నిన్న తమ దీక్షను కొనసాగించారు, మొత్తం కళాశాల, హైస్కూల్ విద్యార్థులు 41 మంది ఏకసత దీక్ష పూనారు.

పాలకొల్లులో హర్తాళ్

పాలకొల్లులో నిన్న శ్రీ అమృతరావు దీక్ష వద్ద సామరస్యతతో పూర్తి హర్తాళ్ జరిపారు. అన్ని దుకాణాలు, పాఠశాలలు, ఇతర వ్యాపార సంస్థలు మూసివేశారు. విద్యార్థులు ఊరేగింపు జరిపారు.

హైస్కూల్స్‌వద్ద కొందరు విద్యార్థులు, పోలీసు సేవల్‌వద్ద మరికొందరు పౌరులు నిరవధిక దీక్ష వహించారు.

నూజివీడులో విద్యార్థుల దీక్ష

నూజివీడు ధర్మ అప్పారావు కాలేజి విద్యార్థులు రోజుకు నీడుగురు చొప్పున ఏకసత దీక్ష పూనాలని నిర్ణయించారు. మంగళవారంనాడు పట్టణంలో హర్తాళ్ జరిగింది. హైస్కూల్, కాలేజి విద్యార్థులు సమ్మెను కొనసాగించారు. నిరాహార దీక్షలో విద్యార్థినులు కూడా వున్నారు.

కర్నూలులో విద్యార్థుల ఆందోళన కొనసాగింపు

కర్నూలు, నవంబర్ 3—స్థానిక మెడికల్ కాలేజి విద్యార్థులు ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణంపై ప్రకటన జరిగే వరకు నిరవధిక దీక్ష కొనసాగించాలని నిర్ణయించారని తమ ఆందోళన సంకల్పంలో ప్రైవేటు ఆస్పత్రులకు సమ్మెకు కలిగిందబోమని మెడికల్ కాలేజి హాస్టల్ యూనియన్ కార్యదర్శి చెప్పారు.

ఎన్. సుజాత, మరి అయిదుగురు మెడికల్ కాలేజి విద్యార్థినులు కూడా నిరవధిక దీక్షను ప్రారంభించారు.

నిన్నటి ఉదయం నుంచి ఆర్.టి.సి. బస్సులను రద్దుచేశారు. విద్యార్థులు బంద్ కార్యక్రమంలో పాల్గొనలేదు.

రెండు రోజులు వరుసగా హర్తాళ్ జరిపారు ఇక్కడ నిన్న జరిగిన బంద్‌లో మాత్రం విద్యార్థులు పాల్గొనలేదు. "బంద్" పూర్తిగా విఫలమయినది.

నేడు విద్యార్థులు ప్రశాంతంగా ఊరేగింపు జరిపారు. తరగతులకు ఎవరు హాజరు కాలేదు.

ఒకరవ రోజు సాయంత్రంనుంచి స్థానిక ప్రముఖులు శ్రీ వి. కృష్ణదత్తు నిరవధికదీక్ష పూనారు. నేడు శ్రీ కాశీంఖాన్ నిర్వహించారు. శ్రీ గుండా శ్రీరామచంద్రమూర్తి కూడా నిరవధికదీక్ష ప్రారంభించారు.

ఉక్కుఫ్యాక్టరీ గురించిన ప్రకటన వెలువడే వరకు ఇల్లు ఇల్లుగా ఓటేసేవ్రతం చేయడానికి నిర్ణయించుకొన్నారు.

ఉద్యోగులు - ఉద్యోగాలు

హైదరాబాద్, నవంబర్ 3—శ్రీయుతులు పి.హెచ్. ఎస్. ప్రసాదరావు పట్నాయక్, ఎస్. రాజగోపాలంలను శ్రీకాకుళం జిల్లాలో పన్నుకాను మాజిస్ట్రేటులుగా నియమించారు.

శ్రీయుతులు ఎస్. అప్పలనరసింహులు వి. ఎర్రన్న, శ్రీ వి. ఎస్.శాస్త్రి, పి.లింగన్న మంగు రామచంద్రరావు, శ్రీమతి కె. తాయారమ్మ, శ్రీ పి. సూర్యనారాయణలను శ్రీకాకుళం జిల్లాలో థర్డ్‌క్లాస్ మాజిస్ట్రేటులుగా నియమించారు.

శ్రీయుతులు పి.హెచ్. ఎస్. సుబ్బారావు పట్నాయక్, ఎం. సుబ్బారావులు శ్రీకాకుళం జిల్లాలో పన్నుకాను మ

'నేటి ఆందోళనలకు ప్రభుత్వ వైఖరే కారణం'

లోకసభలో అవిశ్వాస తీర్మానంపై చర్చలో ప్రతిపక్ష సభ్యుల ఆరోపణ

న్యూఢిల్లీ, నవంబర్ 3.

నిన్న లోకసభలో జనసంఘ పక్షం నాయకుడు శ్రీ యు ఎం. త్రివేది కేంద్ర ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ దేశంలో ప్రజా స్వామ్యాన్ని పరిరక్షించడానికై ప్రస్తుత మంత్రివర్గాన్ని దించివేయాలన్నారు.

ప్రభుత్వం దేశంలో పక్షపాత వైఖరిని ప్రోత్సహిస్తున్నదని ఆయన చెబుతూ అధికారంలో వున్నవారు ఈ వైఖరిని అవలంబించడం వల్లనే దేశంలో ఇప్పటి ఆందోళనల పైఖరి కావచ్చున్నదన్నారు.

కాంగ్రెసు దేశానికి ఎట్టిమేలును చేకూర్చలేదని, అధికారం నుంచి అది తప్పుకోవడం ఒక్కటే మార్గమని ఆయన అన్నారు.

మంత్రులు సాధారణంగా ప్రజల కష్టనష్టాలను గురించి పట్టించుకోవడంలేదని, ఆందోళనల ద్వారా వత్తిడి జరిగినప్పుడే వారు కలిగించుకొంటున్నారని త్రివేది అన్నారు. అందువల్లనే ఆందోళనవల్ల మాత్రమే నని జరగగలదని ప్రజలు భావిస్తున్నారన్నారు.

విశాఖపట్నంలో ఉక్కు కర్మాగారాన్ని స్థాపించాలని కోరుతూ ప్రదర్శకులు రైళ్ళను ధ్వంసం చేస్తుంటే ఆంధ్ర ముఖ్యమంత్రి చూస్తూ వూరుకున్నారని త్రివేది అన్నారు.

ఇలా ప్రజాస్వామ్యాన్ని నాశనం చేయడానికి వారు ప్రజలను ప్రోత్సహించేవరకూ వారు అధికారం నుంచి తప్పుకొనాలనీ తాను మర్యాదగా కోరుతున్నానన్నారు.

రాష్ట్ర ప్రభుత్వాలు తమ తమ ప్రాంతాల శ్రేయస్సును మాత్రమే దృష్టిలో వుంచుకొనడం అహారం కొరకు కారణమని ఆయన ఆరోపిస్తూ ఆహార సంక్షోభాలవల్ల ఒక రాష్ట్రంలో ఆహార ధాన్యాల విక్రయం విశేషంగా వుండడం వేరొక రాష్ట్రంలో ప్రజలు ఆకలితో మాడడం జరుగుతున్నదన్నారు.

ప్రభుత్వంలో అవినీతిని గురించి కూడా ఆయన విమర్శించారు.

గాయాంగ్ సూత్రాలను అనుసరించి జరపవలసినదంతా అధికారంలో వుండే హక్కు మంత్రులకు లేదని ఆయన అన్నారు.

ఇటీవల ఢిల్లీలో జరిగిన అఖిల భాషాల త్రైపాక్షిక సభ ఒక పెద్ద తమాషా అని త్రివేది అభివర్ణించారు.

"అఖిల" అన్నపదం ఇండియాకుగాని బిక్క అరబ్ రిపబ్లిక్‌గాని, యుగోస్లావియాకుగాని వర్తించబోదని ఆయన విమర్శించారు.

దేశంలోని సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైనదని, విదేశాలలో మన ప్రతిష్ఠను దిగజార్చినదని. అందువల్ల ప్రజాస్వామ్య పరిరక్షణకోసమై దానిని తొలగించాలని త్రివేది చెప్పారు.

స్వతంత్రపార్టీకి చెందిన, ఎం. ఆర్. మసానీ ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు.

పెక్కు సందర్భాలలో ప్రభుత్వం రాజ్యాంగసూత్రాలను, సుప్రీంకోర్టు తీర్పులను ఉల్లంఘించినదని ఆయన అన్నారు.

దేశరక్షణ నిబంధనల చట్టం ప్రభుత్వానికి అయుధంగా తయారైనదని ఆ చట్టం లేకుండా దైనందిన పరిపాలన వ్యవహారాలను ప్రభుత్వం నిర్వహించలేక పోతున్నదని మసానీ ఆరోపించారు.

కాంగ్రెసు పరిపాలన వల్ల ప్రజలలో నైతికశక్తి దిగజారిపోయిన దన్నారు.

విదేశీ వ్యవహారాలలో కూడా ప్రభుత్వం ఎన్నో పెద్దతప్పులు చేసినదనీ ఆయన అన్నారు.

పోతే అర్థిక విధానాలను గురించి మసానీ ప్రస్తావిస్తూ రూపాయి విలువ తగ్గింపు మన ఎగుమతులు పెరుగుదలకు ఎలా తోడ్పడిందో వివరించాలని ప్రభుత్వాన్ని కోరారు.

అక్షరాలు ఇట్టైలు వుండబోదని దేశానికి ప్రభుత్వం చెప్పినదనీ కాని యిది కేవలం కాదు ప్రజల ప్రణాళికలనే ఈ విషయం విదితం చేస్తున్నదనీ ఆయన అన్నారు.

కాంగ్రెసును "జాగిరదారు పులి"గా మసానీ అభివర్ణించారు.

వచ్చే ఎన్నికలలో తమ పార్టీకి ప్రజల మద్దతు లభించగలదన్న ఆకాంక్షను మసానీ వ్యక్తం చేశారు.

వచ్చే ఎన్నికలలో కాంగ్రెసు అధికారానికి వస్తే 1967 దేశంలో జనరల్ ఎన్నికలు ఏర్పడ్డ ఆయన హెచ్చరించారు.

కాంగ్రెసు దేశానికి సుస్థిరతను చేకూర్చిన దన్న వాదాన్ని కూడా మసానీ నిరాకరించారు.

కాంగ్రెసు పక్షనేత శ్రీ సి. కె. భట్టాచార్య ప్రసంగిస్తూ ప్రతిపక్షాలు బాధ్యతారహితంగా వ్యవహరించడమే పార్లమెంటులో అలజడులకు కారణమన్నారు.

వచ్చే ఎన్నికలలో కాంగ్రెసు ఓడిపోగలదని, స్వతంత్ర పార్టీ అధికారానికి రాగలదని భావించడం కేవలం కలలు కనడమేనని ఆయన అన్నారు.

విద్యార్థుల ఆందోళనలను ప్రతిపక్షాలే ప్రోత్సహిస్తున్నవని ఆయన ఆరోపించారు.

శ్రీ ఎం. వి. మిశ్రా (కాంగ్రెసు) తన ప్రసంగంలో విద్యార్థుల అల్లర్ల వెనుక నిర్దిష్టమైన ఏర్పాటు ఏదో వున్నదని తాను భావిస్తున్నానన్నారు.

మితవాద కమ్యూనిస్టుపార్టీకి చెందిన శ్రీ రేణువక్రవర్తి మాట్లాడుతూ దేశంలో నేడున్న అంతా దౌర్జన్య చర్యలు ఇటీవలకే వచ్చినవి కావు. కాంగ్రెసువారి ఆక్రమపాలనే కేంద్రం వార్త

క్రీడాభిరామం

నేషనల్ జూనియర్ ఫుట్‌బాల్ టోర్నమెంట్:

ఫైనల్‌కు ఆంధ్రప్రదేశ్ జట్టు చేరిక

బెంగుళూరు, నవంబర్ 3— బెంగాల్, ఆంధ్రప్రదేశ్ జట్టులమధ్య నిన్న జరిగిన నేషనల్ జూనియర్ ఫుట్‌బాల్ టోర్నమెంటు సెమీ ఫైనల్‌లో ఒకే ఒక గోలుతో విజయం పొంది. ఆంధ్రప్రదేశ్ జట్టు టోర్నమెంటు ఫైనల్‌కు చేరుకున్నది.

సెమీ ఫైనల్ పట్ల లెగ్‌లోనే ఈ ఒక్క గోలును ఆంధ్ర జట్టు కొట్టి చేసింది.

ఇరుజట్లుమధ్య ఆట 60 నిమిషాలసేపు హోరాహోరీగా జరిగింది.

బెంగుళూరు ఫుట్‌బాల్ స్టేడియంలో జరిగిన సెమీ ఫైనల్ సెకండ్ లెగ్‌లో ఇరుజట్లూ సమంగా కొట్టి చేశాయి.

ఆట ప్రారంభంనుంచి ఆంధ్రజట్టు బాగా ఆడుతూ వచ్చింది. కాని బెంగాల్ జట్టు ఆట విజృంభించి వున్నందున విజయం ఆంధ్రజట్టుకే లభించగలదని ప్రేక్షకులు భావించారు.

చివరకు ఒకే ఒక గోలుతో విజయం ఆంధ్రప్రదేశ్‌కే మొగ్గింది.

పోటీలో పాల్గొన్న ఇరుజట్టుల క్రీడాకారులు, ఆంధ్రప్రదేశ్ :— ఎమ్. ఇరియాన్, సత్యనారాయణ, హబీబ్ అలీ, ఫైజ్ హుస్సేన్, జలీల్, యూసఫ్, రత్నం, మొహమూద్, పరీదుద్దీన్, ఎమ్. మోయిన్, రామ్‌మోహన్ (షేక్ అహ్మద్.)

బెంగాల్ : ఏ. హెచ్. ఆర్. కె. గంగూలీ, జె. సహా, ఎస్. దాసు, ఎమ్. సింగ్, ఎస్. బెనర్జీ, ఎస్. చటర్జీ, టి. నాగ్‌రాయ్, ఎస్. చక్రవర్తి, డి. మొయిత్రా, ఎస్. డే.

మిహిర్ సేన్‌ను సన్మానించడానికి ప్రభుత్వం యోచన

న్యూఢిల్లీ నవంబర్ 3 —భారతీయ గజ ఈతగాడు మిహిర్ సేన్‌ను ఉచిత రీతిని సత్కరించాలన్న ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని విద్యా మంత్రిత్వ శాఖ డిప్యూటీ మంత్రి శ్రీ భక్త దర్శన్ నిన్న పార్లమెంటులో తెలియ జేశారు.

దులీప్ ట్రోఫీ క్రికెట్ ఫైనల్

మద్రాసు, నవంబర్ 3—దక్షిణమండలం పశ్చిమ మండలం జట్టులమధ్య దులీప్‌ట్రోఫీ క్రికెట్ టోర్నమెంటు ఫైనల్ మ్యాచ్ బొంబాయిలో ఈ నెల 18వ తేదీన ప్రారంభమవుతుంది.

ఫైనల్‌మ్యాచ్ నాలుగు రోజులపాటు జరుగుతుంది.

వెస్టిండీస్‌పై టెస్టులోపాల్గొనే ఇండియా జట్టుకు క్రీడాకారులను ఈ ఫైనల్ మ్యాచ్ నుంచి ఇండియా క్రికెట్ బోర్డు వెలెక్టర్లు ఎన్నిక చేస్తారు.

వాలీబాల్ మ్యాచ్‌లో రాజస్థాన్‌పై ఆంధ్రప్రదేశ్ గెలుపు

హైదరాబాద్, నవంబర్ 3—పబ్లిక్ గార్డెన్ లిబర్టీలో నిన్న సాయంత్రం ప్రారంభమైన 15వ జాతీయ వాలీబాల్ ఛాంపియన్‌షిప్ గ్రూప్ "ఏ" ఓపెనింగ్ మ్యాచ్‌లో ఆంధ్రప్రదేశ్ జట్టు, రాజస్థాన్‌పై 15-9, 15-4 స్కోరుతో విజయాన్ని సాధించింది.

రాష్ట్ర ఆర్థిక మంత్రి డాక్టర్ ఎమ్. చెన్నారెడ్డి ఈ ఛాంపియన్‌షిప్‌ను ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ లిబర్టీ అసోసియేషన్ ప్రెసిడెంటు శ్రీ వి. వి. రాజు అధ్యక్షత వహించారు.

టెన్నిస్ ఆటలో రాబీ వెంకటేశన్‌కు ప్రథమ స్థానం

మద్రాసు స్టేట్ టెన్నిస్ అసోసియేషన్ ప్రకటన

మద్రాసు, నవంబర్ 3— 1966 - 67 సంవత్సరానికి రాష్ట్రంలో టెన్నిస్ ఆటలో ప్రథమునిగా రాబీ వెంకటేశన్‌ను మద్రాసు స్టేట్ టెన్నిస్ అసోసియేషన్ ప్రకటించింది.

కలకత్తాలో జనవరి నెలలో జరిగిన అఖిలభారత ఛాంపియన్‌షిప్స్‌లో పాల్గొన్న తరువాత, ఇతర టోర్నమెంట్స్‌లో పాల్గొనని కారణంగా రామనాథన్ కృష్ణన్ పేరును పరిశీలించడం జరుగలేదు.

టెన్నిస్ క్రీడాకారుల జాబితాను వరుస క్రమంగా రాష్ట్ర అసోసియేషన్ ప్రకటించింది

పురుషులు:- 1. రాబీ వెంకటేశన్, 2. బి. ఎమ్. బాల సుబ్రమణియం, 3. వి. శ్రీదేవన్, 4. వి. ఆర్. బాల సుబ్రమణియం, 5. వి. జి. కె. భూపతి, 6. ఆనంద్ అమృతరాజ్, 7. జి. నాథన్.

మహిళలు:- 1. బొబ్బిలి కుమార రాణి, 2. మిస్. లక్ష్మి రామనాథన్.

జూనియర్స్ :- 1 వి. జి. కె. భూపతి, 2 ఆనంద్ అమృతరాజ్, 3. ఎస్. కుమార్.

ఇండియా, పశ్చిమ జర్మనీల డేవిస్‌కప్ పోటీ సెమీఫైనల్

న్యూఢిల్లీ, నవంబర్ 3 —ఇండియా, పశ్చిమ జర్మనీ జట్టుల మధ్య డేవిస్‌కప్ టెన్నిస్ పోటీ ఇంటర్-జోన్ సెమీఫైనల్ 11 వ తేదీన ఇక్కడ ప్రధాన వివాదంపద్ద ప్రారంభంచబడుతుంది.

ఇండియా జట్టు కెప్టెన్‌గా రామనాథన్ కృష్ణన్ నాయకత్వం వహిస్తారు.

జట్టుల మధ్య ఆటను తిలకించడానికి అరువేల మంది ప్రేక్షకులు హాజరవడానికి ఏర్పాట్లు చేయబడినాయి. అయితు సంవత్సరాల తర్వాత మాత్రమే తిరిగి జరుగుతున్న డేవిస్ కప్ మ్యాచ్‌ని చూడడానికి అధిక సంఖ్యలో ప్రేక్షకులు హాజరు కాగలరని తెలుస్తున్నది.

పోటీలో పాల్గొనే ఇండియా జట్టు:— రామనాథన్ కృష్ణన్ (కెప్టెన్), జైదీప్ముఖర్జీ, ప్రేమ్‌జిత్ లాల్, ఎస్. పి. మిశ్రా.

పశ్చిమ జర్మనీ:- విల్హెం బింగర్ట్ ఇంగో బ్రడింగ్, హరాల్డ్ ఇనెన్‌బ్రోయిచ్, లియన్ మాన్, వన్ హైయింగ్ కెప్టెన్: హెయిన్ కెల్, కోచ్ కర్ట్‌వెల్సెన్.

1966-67 లో గృహ నిర్మాణ పథకాలను అమలు పరిచే విషయంలో మద్రాసు, కేరళ రాష్ట్రాలకు వరసగా 25,20 లక్షల రూపాయలను అప్పుగా కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసినట్టు న్యూఢిల్లీ వార్త.

తమిళనాడులో ఉక్కు ఫ్యాక్టరీ

తథ్యమని మద్రాసు ముఖ్యమంత్రి ప్రకటన

మద్రాసు, నవంబరు 3—తమిళనాడులో ఉక్కు కర్మాగారం నెలకొల్పడం తథ్యమని మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలం నిన్న రాష్ట్ర శాసనసభకు హామీనిచ్చారు.

సైనేలి లిగ్నైట్‌కు, సేలం మధ్య ఇనుమును ఉపయోగించి ఉక్కు కర్మాగారాన్ని సేలంలో నడపాలన్న తమ వాదాన్ని ప్రధాని, కేంద్ర ఉక్కు శాఖ మంత్రి, ప్లానింగ్ కమిషన్ ఆమోదించినవని, తాము వారితో జరిపిన చర్చలవల్ల ఈ అభిప్రాయం ఏర్పడినదని ఆయన చెప్పారు.

సేలంలో ఉక్కు కర్మాగారం స్థాపన విషయమై ఒక డి. ఎం. కె. పత్యుడు ప్రతిపాదించిన వాయిదా తీర్మానాన్ని అనుమతించవచ్చునా? లేదా అన్న అంశంపై ఆయన మాట్లాడుతూ పై విధంగా తెలిపారు

తీర్మానాన్ని స్పీకర్ అనుమతించలేదు.

తీర్మానాన్ని ప్రతిపాదించిన డి. ఎం. కె పత్యుడు శ్రీ మాధవన్ ప్రసంగిస్తూ ఉక్కు కర్మాగారం విషయంలో ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న ఆందోళనవల్ల, ప్రధానితో చర్చలు జరపడానికై ఆంధ్ర ముఖ్యమంత్రి విజయవాడలో హుటాహుటిగా ఢిల్లీ వెళ్ళడం వల్ల ఆందోళనలోనే హెచ్చు పరిణామం వుండగలదన్న అభిప్రాయం తమిళనాడు ప్రజలకు కలిగవచ్చునన్నారు.

ముఖ్యమంత్రి సమాధానమిస్తూ తమిళనాడులో ఉక్కు ఫ్యాక్టరీ నెలకొల్పబోయేది కేంద్ర ప్రభుత్వం ప్రకటిస్తేనే వాయిదా తీర్మానం అవసరమన్నారు.

అయితే తాను ఢిల్లీలో జరిపిన చర్చలను బట్టి తమిళనాడులోను, ఆంధ్రప్రదేశ్‌లోను, మైసూరులోను చిన్న సైజు ఉక్కుఫ్యాక్టరీ లుండాలన్న వాదన అంగీకరించబడినదని తాను భావిస్తున్నానన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం జరుగుతున్న ఆందోళన బహుశా భారీ ఉక్కు కర్మాగారం కోసం అయి వుండవచ్చునని ఆయన అన్నారు.

దక్షిణ మధ్య రైల్వే కార్మిక సంఘం సమావేశం

హైదరాబాద్, నవంబర్ 3— దక్షిణ మధ్య రైల్వే కార్మిక సంఘం ప్రథమ వార్షిక సమావేశం నికింద్రాబాద్‌లోని శ్రీ ఉజ్జయిని మహంకాళి ఆలయం హాలులో నేడు, రేపు రెండురోజులపాటు జరుగుతుంది.

పార్లమెంట్ సభ్యుడు శ్రీ దత్తోపంత్ తెంగడీ సమావేశాన్ని ప్రారంభిస్తారు. భారతీయ రైల్వే మజ్దూర్ సంఘం అధ్యక్షుడు శ్రీ వి. కె. ముర్తీ అధ్యక్షత వహిస్తారు.

కేంద్ర ప్రభుత్వోద్యోగుల సంప్రతింపుల సంఘానికి ఢిల్లీలో హోంమంత్రి నందా ప్రారంభోత్సవం చేశారు. ఎడమనుంచి కేంద్ర మంత్రులు శ్రీయుతులు ఫక్రుద్దీన్ అలీ అహ్మద్, జగజీవన్‌రామ్, శ్రీ సత్యనారాయణ్ సిన్హా, శ్రీ జె. ఎల్. హాథీంను చూడవచ్చు

ఢిల్లీలో విద్యార్థులచే బస్సులకు నిప్పు

ప్రభుత్వ విధానాలకు విరసనగా

న్యూఢిల్లీ, నవంబర్ 3—నగరంలోని వివిధ ప్రాంతాలలో విద్యార్థులు గుంపులుగా కూడి రాష్ట్ర రవాణా సంస్థకు చెందిన బస్సులకు నిలువెలేశారు ఢిల్లీ నరివర ప్రాంతమైన ఓల్డా పమీపంలో ఒక బస్సుకు విద్యార్థులు నిప్పు పెట్టారు.

పెక్కిళల్ స్కూల్‌కు చెందిన సుమారు రెండు వందల మంది విద్యార్థులు బస్సును ఆపి ప్రయాణీకులను దించివేసి. బస్సుకు నిప్పులు పెకివేసిన పిదప బస్సుకు నిప్పు అంటించారు.

ఈ సంఘటనలో బస్సుకు అమితంగా నష్టం వాటిల్లినట్లు పోలీసులు తెలియజేశారు.

కాశ్మీర్ గేటు సమీపంలో వున్న వేరొక పెక్కిళల్ స్కూలుకు చెందిన విద్యార్థులు బస్సులను నిలిపి ఆ ప్రాంతంలో రాళ్ళదాడి నిర్వహించివేశారు.

కాశ్మీర్ ఎక్స్‌ప్రెస్ ఆపివేత

నజఫ్‌గఢ్ వైపుకు వెడుతున్న కాశ్మీర్ ఎక్స్‌ప్రెస్‌ను ఢిల్లీ విద్యార్థులు నిన్న ఆలారం గొలుసును లాగి నరేలా రైల్వేస్టేషన్ వద్ద 20 నిమిషాలసేపు ఆపివేశారు.

రైలు ఆగిన తరువాత విద్యార్థులు పెద్దఎత్తున ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేశారు.

మొరాదాబాద్‌లో విద్యార్థులపై బాష్పవాయుప్రయోగం

మొరాదాబాద్, నవంబర్ 3 —నగరంలో కళాశాల వెలుపల కావలావున్న పోలీసులపై రాళ్ళవర్షం కురిపించిన విద్యార్థుల సమూహాన్ని చెదరగొట్టడానికి నిన్న పోలీసులు మొదట లాఠీఛార్జి చేశారు. తరువాత పరిస్థితి విషమించడంతో బాష్పవాయువును ప్రయోగించారు.

ఈ సంఘటనపట్ల స్థానిక నగరంలోని అన్ని విద్యాసంస్థలను మూసివేయవలసిందిగా జిల్లా మేజిస్ట్రేటు ఉత్తర్వులు జారీ చేశారు.

ఒక కాలేజీకి చెందిన విద్యార్థులు వేరొక కాలేజీకి వెళ్ళి ఆ కాలేజీ విద్యార్థులతో కూడా ఊరేగింపు జరపడానికి యత్నించగా పోలీసులు లాఠీఛార్జి జరిపినట్టు తెలియవచ్చింది.

షెర్తలాయ్‌లో కామరాజ్ గడ్డిబొమ్మ దగ్ధం

కాసర్‌గోడ సమస్యపై విద్యార్థి ప్రదర్శకుల చర్య

అలెప్పీ, నవంబర్ 3— కాసర్‌గోడ సమస్యను పరిష్కరించు నిర్ణయిక సంఘానికి అప్పగించాలని కాంగ్రెసు వర్కింగ్ కమిటీ చేసిన నిర్ణయం పట్ల నిరసనగా ప్రదర్శనలు జరుపుతున్న విద్యార్థుల సమూహం ఇక్కడకు 14 మైళ్ళదూరంలోవున్న షెర్తలాయ్‌లో కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్ గడ్డి బొమ్మను తగులబెట్టారు.

తరువాత బొమ్మ కాలిపోగా మిగిలిన బూడిదను ప్రక్కనే వున్న కాల్వలో విసర్జించారు.

సెక్రటేరియట్ ముందు విద్యార్థుల దీక్ష

హైదరాబాద్, నవంబర్ 3— సెక్రటేరియట్ ముందు 24 గంటల నిరాహార దీక్షను విద్యార్థులు జట్లుజట్లుగా చేపడం ప్రారంభించారు.

నిన్న ఉదయం 9 గంటలనుండి జ్ఞప్తికాకరాలు విద్యార్థులు మదర్సన్, ఎం. వెంకట రమణ, పి. హనుమంతరావు, ఎస్.బి.గంగాధరశర్మ, వి. జగన్నాథరావు నిరాహార దీక్షను ప్రారంభించారు.

రైలుపై విద్యార్థుల దాడి

అలహాబాద్, నవంబర్ 3—లక్నో-అలహాబాద్ ప్యాసింజరు రైలుపై విద్యార్థులు దాడిచేసి, పెద్దఎత్తున రాళ్లు రువ్వి కిటికీ అద్దాలు పగులగొట్టారు.

అయితే పోలీసులు రాగానే విద్యార్థులు విడిపోయారు. రోడ్ వేస్‌కు చెందిన బస్సుపై కూడా విద్యార్థులు రాళ్ళు రువ్వి అమితంగా నష్టం కలిగించారు.

ఈ కల్లోలం ప్రారంభమైనట్టు అధికారవర్గాల నుంచి అందిన వార్తలద్వారా తెలుస్తున్నది

విద్యార్థులు ఊరేగింపు జరపడానికి కాలేజీ నుంచి వెలువలు రాగానే పోలీసులు అడ్డగించారు. అయితే విద్యార్థులు కోపోద్రిక్తులై పోలీసులపై రాళ్ళవర్షం కురిపించారు.

కాన్పూరులో బస్సులపై విద్యార్థులచే రాళ్ళవర్షం

కాన్పూరు, నవంబర్ 3— నగరంలోని వివిధ ప్రాంతాలలో విద్యార్థులు రాళ్ళు రువ్వడం సంఘటనలలో రెండు రోడ్ వేస్ బస్సులు, ఒక కార్పొరేషన్ బస్సుకు చెందిన కిటికీ అద్దాలు ధ్వంసమయ్యాయి.

నవాబ్‌గంజ్ ప్రాంతంలో విద్యార్థులు ఊరేగింపు కూడా జరిపారు.

నగరంలోని డిగ్రీ కాలేజీలను మూసివేయడం జరిగింది.

లూధియానాలో సినిమాహాలు సిబ్బందికి, విద్యార్థులకు సంఘర్షణ

లూధియానా, నవంబర్ 3—స్థానిక ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులకు, సినిమాహాలు సిబ్బందికి నిన్న జరిగిన సంఘర్షణలో పది మందికి పైగా గాయాలు తగిలాయి.

ఇటుకరాళ్ళు, రోడ్‌బండ్లు ఈ సంఘర్షణలో ఉపయోగించబడినాయి.

రోడ్‌వేస్ బస్సులపై కూడా విద్యార్థులు రాళ్ళు రువ్వినట్టు దృష్ట్యా నగరంలోని బస్సు సర్వీసులన్నీ రద్దుచేయడం జరిగింది.

బస్సులో ప్రయాణంచేస్తున్న ఇద్దరు కాలేజీ విద్యార్థులను డ్రయివరు బస్సు నుంచి క్రిందకు నడదోసి, కొట్టినట్టు కాలేజీ ప్రిన్సిపాల్ ఆరోపించారు.

స్పీకర్‌పై శ్రీ మధులిమాయే వ్యాఖ్య

చర్య అవసరంలేదని సభాహక్కుల సంఘం సూచన

న్యూఢిల్లీ, నవంబర్ 3— లోకసభ స్పీకర్‌పై లోగడ ఎస్. ఎస్. పి. పత్యుడు శ్రీ మధులిమయే చేసిన కొన్ని వ్యాఖ్యల విషయంలో ఇక ఎట్టి చర్యలను గైకొనవలసిన అవసరంలేదని సభాహక్కుల సంఘం ఈ సిఫారసు చేసింది.

ఈ సంఘం నివేదిక నిన్న లోకసభకు సమర్పించబడింది.

తాను పదాధికారి పట్ల అగౌరవభావంతో ఎట్టి వ్యాఖ్యలు చేయలేదని శ్రీ మధులిమయే వివరించినందున సభాహక్కుల సంఘం సిఫారసు చేసింది.

ఆగస్టు 24 వ తేదీన శ్రీ మధులిమయే లోకసభలో మాట్లాడుతూ స్పీకర్ నుద్దేశించి "కాంగ్రెసు పార్టీ నుంచి రాజీనామా చేయాలని మిమ్మల్ని కోరతున్నాను. మీరు కాంగ్రెసు నుంచి రాజీనామా చేయనంతవరకు సభ హోదాకు పరిరక్షణ వుండదు" అన్నారు.

స్పీకర్ ఈ వ్యాఖ్యను తనపై ఆరోపణగా పరిగణించి సభాహక్కుల సంఘానికి నివేదించారు.

శ్రీ మధులిమయే తాను స్పీకర్‌పట్ల అగౌరవభావంతో అలా అనలేదని సభాహక్కుల సంఘానికి చెప్పారు.

అందువల్ల ఇక ఆయనపై చర్య అవసరంలేదని సంఘం సిఫారసు చేసింది.

రాష్ట్రంలో జనరల్ ఎన్నికలు

ఫిబ్రవరి 22, 24, 26 తేదీలలో

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 3—1967 జనరల్ ఎన్నికలలో రాష్ట్రంలో ఎన్నికలు అయిదు రోజులపాటు జరుగుతాయి. అనగా పోలింగ్ మూడు రోజులు జరుగుతుంది.

పోలింగ్ 22, 24, 26 తేదీలలో జరుగుతుంది.

భద్రావలం లోకసభ నియోజక వర్గం మినహా ప్రతి లోకసభ నియోజక వర్గంలోను ఒకే రోజు పోలింగ్ జరుగుతుంది.

భద్రావలం నియోజక వర్గం నల్గొండ జిల్లాలో విస్తరించివుంది. రాష్ట్రంలో 287 అసెంబ్లీ నియోజక వర్గాలు, 41 లోకసభ నియోజక వర్గాలు వున్నాయి.

ఈ క్రింది సూచించిన విధంగా మూడు రోజులు పోలింగ్ జరుగుతుంది:

ఫిబ్రవరి 22 న 107 అసెంబ్లీ నియోజక వర్గాలలోను, ఫిబ్రవరి 24 వ తేదీన 58 అసెంబ్లీ నియోజక వర్గాలలోను, 26 వతేదీన 122 అసెంబ్లీ నియోజక వర్గాలలోను పోలింగ్ జరుగుతుంది.

పిల్లలబడువులు
శ్రీ గిరిజాగ్రైపు
3, 4, 5 తరగతులకు
ప్రతి తరగతికి
అన్నిసబ్జక్టులకోరకు
నేడే పొందండి!

"మిగుల పరిశుభ్రమైన వంట ఇళ్లు తేలికగా రావటం నేను చూడగలను"
"ఆహా! అవును, లీకోకి కృతజ్ఞతలు-అది పొగరాని వంటచెరకు"
లీకో-స్వల్పమైన ధర, ఉపయోగించటం తేలిక, పొగలేని గృహసంబంధమైన వంటచెరకు, ఏ రకమైన వంట పాత్రకైనా తగినట్టిది.

లీకో
కాలాన్ని మరియు ధనాన్ని పొదుపు చేస్తుంది.

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-2. Editor: Narla Venkateswara Rao.